17 వసంతాల

# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

శనివారం | 23 డిసెంబర్ 2023 | పేజీలు 8


## యువగళం ముగింపు కాదు.. నవశకం ప్రారంభం

**- ఓటమి భయంతోనే వైకాపాలో ఎమ్మెల్యేల బదిలీ - ఆంధ్రుల భవిష్యత్తు కోసమే టిడిపి -జనసేన పొత్తు**

**- అరాచక ప్రభుత్వం మూడు నెలల్లో కూలిపోతుంది - మీడియా సమావేశంలో మాజీ మంత్రి అమర్**



**పలమనేరు, మేజర్ న్యూస్:** యువగళం పాదయాత్ర ముగింపు కాదని ఇది ఒక నూతన నవ శకం ప్రారంభాన్ని సూచిస్తుందని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేర్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం నవశకం వేడుకకు లక్షలాది మంది జన సందోహం హాజరై అంచనాలను మించి విజయవంతం అయిందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరియు పొలిట్ బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణలను ఒకే వేదికపై చూసిన తర్వాత వైసీపీలో ఓటమి భయం మొదలైందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమిని ముందే ఊహించిన జగన్ రెడ్డి ఎమ్మెల్యేలను బదిలీ చేసే పనిలో పడ్డారని ఓటమి భయంతోనే ఎమ్మెల్యేలను బదిలీ చేసి కొత్త ముఖాలను ప్రవేశపెట్టి మళ్లీ మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. యువగలం -నవశకం సీఎం జగన్ తాడేపల్లి రాజభవనం తలుపులు బద్దలు కొట్టే వరకు సాగే యుద్ధం అని పేర్కొన్నారు. టిడిపి,జనసేన పొత్తు చారిత్రాత్మకమని ప్రస్తుత పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ కు ఇది చాలా అవసరమని అన్నారు. ఈ పొత్తు రెండు పార్టీల వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఏర్పాటు మిగతా 2 లో

## వైసీపీ పాలనలో చంద్రగిరికి గ్రహణం..!!

- గాంధీపురంలో ఎమ్మెల్యే అనుచరుల వసూళ్ల బాగోతం..!!
- నాలుగున్నర ఏళ్లలో కనిపించని అభివృద్ధి జాడ...!!
- కబ్జాలు, దాడులు, కేసులు ఇదేనా పాలనంటే..?
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి "పులివర్తి నాని"



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** వైసీపీ పాలనలో చంద్రగిరి నియోజకవర్గానికి గ్రహణం పట్టిందని, దీన్ని వదిలించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. శుక్రవారం "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని " "బాబు ఘూరిటి భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయితీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి వివరించారు.

**గాంధీపురంలో ఎమ్మెల్యే అనుచరుల వసూళ్ల బాగోతం..!!**

తిరుపతి రూరల్ మండలం, గాంధీపురం పంచాయితీలో ఎమ్మెల్యే ఆయన అనుచరుల వసూళ్ల మిగతా 2 లో

## కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నిరసన




**తిరుపతి, మేజర్ న్యూస్ :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు తిరుపతి జిల్లా కాంగ్రెస్ మరియు తిరుపతి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద పార్లమెంట్లో ప్రతిపక్ష 146 మంది పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేసిన కారణంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షులు పంట శ్రీనివాసులు రెడ్డి తిరుపతి నగర అధ్యక్షులు యార్లపల్లి గోపి గౌడ్ మాట్లాడుతూ భారత పార్లమెంటులో అగంతకులు పొగతో కూడిన స్ప్రే తో అలజడి సృష్టించారని ఇది బిజెపి ప్రభుత్వ భద్రత వైఫల్యం అని ఆ విషయమై విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్న విపక్ష ఇండియా కూటమి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా విపక్ష ఇండియా కూటమి సభ్యులైన 146 మంది పార్లమెంటు సభ్యులను బిజెపి ప్రభుత్వం సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని నరేంద్ర మోడీ నియంతృత్వ పాలనకు ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు వెంటనే 146 పార్లమెంట్ సభ్యులను రీ కాల్ చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూల చంద్రశేఖర్, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు బి రవి, రావనాధ్, శివ, జిల్లా కార్యదర్శి వేమయ్య, తిరుపతి అధ్యక్షులు షేక్ జావేద్ తిరుపతి నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాగరాజ యాదవ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు తేజవతి , ముని శోభ, శాంతి, తిరుపతి కమిటీ నాయకులు బుల్లెట్ రమేష్, బాల, త్రినాథ్, కుమార్, భాస్కర్, యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి భాగ్యరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీకి భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ !

- యువగళం విజయంతో జగన్‌లో వణుకు
- అధికారంలో ఉన్న జగన్‌ను ప్రతిపక్షంగా మార్చడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- యువగళం ముగింపు తో కురుక్షేత్రం మొదలైంది
- 2024 లో 160 పై చిలుక సీట్లుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాం
- టీడీపీ, జనసేన పొత్తుతో వైసీపీలో వణుకు మొదలైంది
- త్వరలో నారా లోకేష్ కుప్పంకి పిలిపిస్తాము

- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీకి గొప్ప భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ అని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పి.ఎస్.మునిరత్నం లు మాట్లాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర కుప్పంలో జనవరి 27న మొదటి అడుగు.. డిసెంబర్ 18తో పరిసమాప్తం.. కుప్పం టూ అగనంపూడి.. యువగళం జనగళమై సాగిన ప్రస్థానంలో ఎన్నెన్నో మలుపులు.. ఎన్నెన్నో పాఠాలు.. ఇంకెన్నో తీపి గుర్తులు. మరెన్నో ప్రతిబంధకాలు.. అయినా ఎక్కడా అడుగు వెనక్కు పడలేదు అన్నారు.కుప్పం నుంచి మొదలైన లోకేష్ యువగళం పాదయాత్ర 226 రోజులు.. 3132 కిలోమీటర్ల నడక.. జనజాతరలా సాగిన యువగళంతో ఎన్నికల సమర శంఖాన్నే పూరించారు నారా లోకేష్ అన్నారు. 11 ఉమ్మడి జిల్లాలు.. 97 అసెంబ్లీ నియోజకవర్గాలు.. 232 మండలాలు.. 2028 గ్రామాల మీదుగా సాగిన లోకేష్ యువగళం.. ఆంధ్రలో ప్రతి గడప గడపకు తన సందేశాన్ని చేర్చడంలో విజయవంతమైంది అన్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని పూర్తిగా అధ్యయనం చేసేందుకు, వివిధ వర్గాల ప్రజల కష్ట సుఖాలను తెలుసుకునేందుకు ఈ యువగళం పూర్తిగా ఉపయోగపడింది అన్నారు.రాజకీయ నాయకుడిగా లోకేష్ మరో మెట్టు ఎదిగేందుకు దోహద పడింది అన్నారు.కుప్పంలో మొదలైన యువగళం పాదయాత్ర విశాఖ జిల్లా అగనం పూడిలో ముగిసే దాకా మిగతా 2 లో

## శ్రీ విశ్వం ఎదగాలి విశ్వమంతా

- కరస్పాండెంట్స్ జయ చంద్ర , చిట్టిబాబు





గంగాధర నెల్లూరు: మండల కేంద్రం సుదరరారజపురం శ్రీ విశ్వం పబ్లిక్ స్కూల్ నందు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి., ,పిల్లలు ఉత్సాహంగా పాల్గొని నృత్యాలతో అలరించారు. ప్రధానోపాధ్యాయులు జయచంద్ర చిట్టిబాబు మాట్లాడుతూ ఏసుప్రభు జన్మదిన స్మరించుకొని సెమీ క్రిస్మస్ జరుపుకోవాలని చాలా సంతోషంగా ఉందని పిల్లలకు బోధించారు అలాగే ఏసుప్రభు యొక్క పుట్టుక పెరిగిన విధానం అతని చేసినటువంటి కొన్ని అద్భుతమైనటు వంటి క్రియలను ఈ సందర్భంగా పిల్లలకు జై చంద్ర నొక్కి వక్కాణించారు. ఈ సందర్భంగా మరో కరస్పాండెంట్ చిట్టిబాబు మాట్లాడుతూ ఏసుప్రభు పుట్టుక పెరుగుదల ఆయన జీవించిన కాలం 33 సంవత్సరాలు అయిన ఆయన చేసినటువంటి కొన్ని మహెూత్తరమైనటువంటి కార్యాల గురించి పిల్లలకు విసిదీకరించి బోధించారు అలాగే స్కూలు పిల్లల్లో వారి వారి మిగతా 2 లో

## సెమినార్ హాల్‌కు రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



**పుత్తూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల క్రీడా శాఖ మంత్రి ఆర్ కె రోజా పుత్తూరు పట్టణం ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ కళాశాల నందు విద్యార్థుల కోసం రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అక్షరాల 12 లక్షల రూపాయలతో మిగతా 2 లో

## అంగన్వాడీ కార్మికుల చేతిలో జగన్ సర్కార్ పతనం ఖాయం

**- అంగన్వాడీ కార్మికులకు మద్దతు తెలిపిన టీడీపీ నాయకులు**

**- 25 వేల విరాళం ప్రకటించిన నాయకులు**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** అంగన్వాడి కార్మికులు 12 రోజులుగా చేస్తున్న పోరాటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించి సంపూర్ణ సంఘీభావం తెలియజేశారు. 12 రోజులు ఎండనకుండా, వాననకుండా, ఆందోళన చేస్తుంటే కనీసం రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. అంగన్వాడీ కార్మికుల చేతిలో జగన్ సర్కార్ పతనమవడం ఖాయం అని అగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడి కార్మికులు చేస్తున్నటువంటి న్యాయ మైన పోరాటాన్ని ఆహ్వానించి, గౌరవించలేని ముఖ్యమంత్రి బర్తడేలు చేసుకుంటూ... తాడేపల్లి కోటాలో సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. ఆరోజు పాదయాత్రలో నేను ఉన్నాను! నేను విన్నాను! అక్క చెల్లెలు అని ,తలలు నిమిరి, ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్నాడని తనకు ఓట్లు వేసినటువంటి అంగన్వాడి అక్క చెల్లెలు ఈరోజు రోడ్డుపైన ఉన్నారని అన్నారు. మరో పక్క పోలీసులను అడ్డంపెట్టి అంగన్వాడి సెంటర్లును, గడ్డపారలతో పగలగొట్టి ఈరోజు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, మిగతా 2 లో

### సెమినార్ హాల్‌కు రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా

# ఆర్థిక సాయం

పునర్నిర్మాణ సెమినార్ హాల్ పనులకు "భూమిపూజ" చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు మరియు పుత్తూరు మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు మంత్రికి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ నా వంతు సహాయంగా విద్యార్థుల చదువుల కోసం అందిస్తున్నా.. ఇది మన విధ్యార్థులకోసం నేను చేస్తున్న ఒక చిన్న సహాయమేనని తెలియజేశారు. అనంతరం ఎస్ ఆర్ ఎస్ ప్రభుత్వ కాలేజీలో క్యాంప్ లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎన్సిసి సర్టిఫికెట్లను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు జై ప్రకాష్, శంకర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, ప్రజాప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం ముగింపు కాదు.. నవశకం ప్రారంభం

చేసుకుంది కాదని, ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసుకుందని తెలియజేశారు. టిడిపి జనసేన పొత్తు పెట్టుకున్న రోజే వైయస్సార్సీపీకి ఓటమి ఖాయమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ప్రజలు కనీసం 160 స్థానాలు 25 ఎంపీ స్థానాల్లో టిడిపి- జనసేన అభ్యర్థులను ఎన్నుకోవాలని ఆయన కోరారు. జగన్ రెడ్డి అక్రమాలకు, అవినీతికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ముందుకు వస్తే ఈ వైకాపా అరాచక ప్రభుత్వం మూడు నెలల్లో కుప్పకూలిపోతుందని జోష్యం పలికారు. చంద్రబాబు విజనరీ అయితే జగన్ రెడ్డి ప్రిజనరి అన్నారు. జగన్ రెడ్డి అహంకారానికి,ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరానికి మధ్య జరుగుతున్న యుద్ధమని అభివర్ణించారు. జగన్ రెడ్డి విద్య, వైద్యం, రహదారులతో సహా అన్ని రంగాలను నాశనం చేసి రాజధానిలేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి, జనసేన ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టో త్వరలో తయారుచేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రజలకు ఉపాధి, మెరుగైన వైద్యం,మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యతను టిడిపి జనసేన తీసుకుంటాయని స్పష్టం చేశారు. 2024లో ఆంధ్రప్రదేశ్లో మార్పు అత్యవసరమని, వైయస్సార్సీపీ తిరిగి ఎన్నికైతే ప్రజలు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేని స్థాయికి నేరాల రేటు పెరుగుతుందని ఆయన హెచ్చరించారు. పూర్తిగా అవినీతి కేసుల్లో కూరుకుపోయిన జగన్ లాంటి సీఎం ఆంధ్ర ప్రదేశ్ కు అవసరం లేదని ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని విజన్ ఉన్న చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికి అవసరమని గుర్తించాలన్నారు.

# వైసీపీ పాలనలో చంద్రగిరికి గ్రహణం..!!

బాగోతాన్ని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని పులివర్తి నాని అన్నారు. అండర్ డ్రైనేజీ, రోడ్ల నిర్మాణం పేరుతో ప్రజల నుంచి డబ్బులు వసూళ్లు చేయడం ఏమిటని మండిపడ్డారు. 900 కోట్లుకు పైగా నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే ఎమ్మెల్యేకు గాంధీపురం పంచాయితీ కనిపించలేదా' అని ప్రశ్నించారు. తుడా, పంచాయితీ నిధులు ఏమైయ్యాయని నిలదీశారు.

## మొదటి పేజీ తరువాయి

**నాలుగున్నర ఏళ్లలో కనిపించని అభివృద్ధి జాడ...!!**

రాష్ట్రంలో వైసీపీ పాలన వచ్చినప్పటి అభివృద్ధి జాడ లేదని పులివర్తి నాని విమర్శించారు.బస్సు, విద్యుత ఛార్జీలు, వివిధరకాల పన్నులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారన్నారు. వ్యవసాయ మీటర్లకు మోటార్లు బిగించి, రైతు మెడకు ఉరితాడు బిగిస్తున్నారని తెలిపారు. ప్రజలపై మోయాలేని పన్నుల భారం మోపుతున్నారని తెలిపారు. ఒక్క చంద్రగిరి అభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కు పోయిందన్నారు. గత ప్రభుత్వ ఇస్తున్న పెళ్లికానుక, ఆసరా, దుల్హన రద్దు చేసి విదేశీ విద్యకు ఆర్థికసాయాన్ని నిర్వీయం చేసిందన్నారు.

**కబ్జాలు, దాడులు, కేసులు ఇదేనా పాలనంటే..?**

నియోజకవర్గ వ్యాప్తంగా కబ్జాలు, దాడులు, భూ ఆక్రమణలు, ప్రశ్నించే వారిపై కేసుల నమోదులు ఎక్కువయ్యాయని, ఇదేనా పాలనంటే' అని పులివర్తి నాని ప్రశ్నించారు. గడిచిన వారంలో 4 వేర్వేరు ప్రాంతాల్లో దళిత సోదరులు భూములపై భూ బకాసురులు విరీచుకుపడ్డా అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడం విస్మయానికి గురి చేసిందన్నారు. వైసీపీ పాలనా ఇలానే కొనసాగితే మరిన్ని ఇబ్బందులు తప్పవన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దొరకాలన్నా, రైతుల ఆత్మహత్య నివారించాలన్నా చంద్రన్న సంక్షేమ పాలన కావాల్సిందేనని' స్పష్టం చేశారు.

# టీడీపీకీ భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ !

ఎన్నో కీలక ఘట్టాలకు సాక్షంగా నిలిచింది.. అన్నారు.ఓవైపు పార్టీని, ఇంకోవైపు ప్రజలను నడిపించే శక్తిగా, యువ నాయకుడిగా తన సత్తా చాటుకునేందుకు యువగళం పాదయాత్ర నారా లోకేష్ కు బాగానే ఉపయోగపడింది అన్నారు. జనంలో ఒక్కసారి నమ్మకం రావాలి. ఆ నమ్మకం సాధించే దిశగా లోకేష్ మరో మెట్టు ఎక్కారనే చెప్పొచ్చు.. అన్నారు.రాయల సీమ నుంచి ఉత్తరాంధ్ర దాకా అదే ఉత్సాహం, అదే ప్రోత్సాహం. శ్రేణులు, ప్రజల నుంచి ఘన స్వాగతాలు.., ముఖాముఖి మీటింగ్‌లు, రచ్చబండ కార్యక్రమాలు.. సభలు అన్నిటినీ టీడీపీ కమిటీలు దిగ్విజయంగా పూర్తి చేశాయి అన్నారు.యువగళం విజయవంతం కావడంతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిలో వణుకు మొదలైందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.యువగళం ముగింపుసభకు వైసీపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభిమానులు, కార్యకర్తలు ప్రభంజనంలా తరలిరావడంతో వైసీపీకి నిద్రలేకుండా చేసిందన్నారు.సభలో టీడీపీ, జనసేన పార్టీ అధ్యక్షులు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ రాష్ట్ర ప్రజలకు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారన్నారు. నవశకం సభ విజయవంతం రాష్ట్ర ప్రజల విజయంగా అభివర్ణించారు.నిర్బంధాలను దాటుకుని.. అడ్డంకులను అధిగమించి.. నేనున్నానంటూ అడుగులో అడుగులు వేసి.. ప్రజా సమస్యలపై సమర శంఖం పూరించి.. యువగళాన్ని ప్రజాగళంగా మార్చేసి లోకేష్ సాగించిన మహా పాదయాత్ర పరిసమాప్తమైంది అన్నారు.నారా లోకేష్ రాజకీయ పరిణతి సాధించడానికి, ప్రజా సమస్యలను దగ్గరుండి తెలుసుకోవడానికి.. ప్రభుత్వాన్ని ఎదురించడానికి యువగళం పూర్తిస్థాయిలో ఉపయోగపడింది అన్నారు.యువగళం పాదయాత్ర ముగింపు సభ విజయవంతం చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్త లు ప్రతీ ఒక్కరికీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుప్పం టీడీపీ ఇంఛార్జి పి.ఎస్.మునిరత్నం,మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్,దళిత నాయకులు కన్నన్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్,వైద్యం శంతారాం, శాంతిపురం మండల అధ్యక్షులు విస్వనాథ్ నాయుడు మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

**టీడీపీకీ భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ :**

యువ గళం పాదయాత్రలో లోకేష్‌లో వచ్చిన మార్పులు,భవిష్యత్ నాయకుడిగా లోకేష్ ఎదిగిన వైనం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. చంద్రబాబు తర్వాత పార్టీని నడిపేదెవరు..? సరైన నాయకుడు టీడీపీలో లేడనే వారికి లోకేష్ తన పాదయాత్రతో సమాధానం ఇచ్చారు. ఎవ్వరు ఒప్పుకున్నా.. ఒప్పుకోకున్నా ఇప్పుడు లోకేష్‌ను పార్టీలోని సీనియర్ నేతలు ఆమోదిస్తున్నారు.పార్టీ కేడర్ అంగీకరించింది.టీడీపీకి మూడో తరం నాయకుడు వచ్చేశాడని పార్టీ నేతలు, కేడర్ ఫిక్స్ అయిపోయారు.రాబోయే కాలంలో టిడిపి భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ అని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అంగన్వాడీ కార్మికుల చేతిలో జగన్ సర్కార్ పతనం ఖాయం

అన్నారు అంగన్వాడి సెంటర్ ను స్వాధీనం చేసుకుని పిల్లలకు కనీసం బోధనలు చేయకుండా, తాగి సచివాలయం సిబ్బంది ఉయ్యాలలోగుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంతాలు, పట్టింపులకు పోకుండా అంగన్వాడి అక్క చెల్లెమ్మల డిమాండ్లను పరిష్కరిస్తే సరే, సరే. లేకుంటే ముఖ్యమంత్రి తగిన విధంగా మూల్యం చెల్లిస్తారని అన్నారు. అంగన్వాడి అక్క చెల్లెమ్మలను కించపరిచి మాట్లాడిన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్‌ను తక్షణ మంత్రి పదవి నుండి బతరఫ్ చేయాలని అన్నారు. 90 రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని... అంగన్వాడి అక్క చెల్లెమ్మలకు యొక్క డిమాండ్ అన్నిటిని పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిజెఎం ట్రస్ట్ తరఫున, చెన్నకేశవులు నాయుడు అంగన్వాడి అక్క చెల్లెలు చేస్తున్న పోరాటానికి తమ వంతు సహాయంగా 25000 రూపాయల విరాళాన్ని ప్రకటించారు. మద్దతు తెలిపిన కార్యక్రమంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషాక్, తెలుగుదేశం పార్టీ నాయకుడు జీజేఎం చారిటబుల్ ట్రస్ట్ అధినేత చెన్నకేశవ నాయుడు, రాజా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విశ్వం ఎదగాలి విశ్వమంతా

సృజనాత్మకతను వెలికి తీసేందుకు కొన్ని కల్చరల్ ఆక్టివిటీస్ లను ఏర్పాటు చేసి వారిలో ఉన్నటువంటి ప్రత్యేక ప్రతిభను గుర్తించి వారికి ప్రత్యేక బహుమతుల్ని అందజేశారు అలాగే స్కూల్ ఆవరణమంతా పండగ వాతావర ణంతో సందడి నెలకొంది ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్లు అయినా జయ చంద్ర, చిట్టిబాబు
ఇరువురు విద్యార్థులకు అలాగే విద్యార్థులను ప్రోత్సహించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన ఉపాధ్యాయులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు

# శ్రీవారి అభిషేక సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్



**తిరుమల, మేజర్‌న్యూస్ :** తిరుమల శ్రీవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ దర్శించుకున్నారు. ఇవాళ వేకువజామున శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అభిషేక సేవలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కాణిపాకం గణనాధుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

**ఐరాల,(మేజర్ న్యూస్) :** కాణిపాకం స్వయంభుశ్రీ వరసిద్ది వినాయక స్వామి వారిని శుక్రవారం కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ హెచ్ బి ప్రభాకర్ శాస్త్రి, అలాగే శ్రీకాకుళం జిల్లా టెక్కిలి ఎమ్మెల్యే అచ్చం నాయుడు లు కుటుంబ సమేతంగా వేరు వేరుగా దర్శించుకున్నారు. స్వామివారి సందర్శనార్థం విచ్చేసిన వారి కి ఆలయ సంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ,ఆలయ ఎఈఓ హరిమాధవ రెడ్డి, సూపర్ డెంట్లు కోదండపాణి, వాసు, అర్చకులు,వేదపండితులు స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్ చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలబడటమే జనసేన బాధ్యత

**- ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యం**

**- ఎంపీడీవోను కలిసిన జనసేన ఇంచార్జ్ మరియు ఎమ్మెల్యే అభ్యర్థి యుగంధర్**

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలం, కార్వేటి నగరం గ్రామపంచాయతీ, కార్వేటినగరం విజయ మాంబాపురంలోని పట్టెం వారి ఇండ్లలో గత వారంలో నిర్వహించిన జనం కోసం జనసేన ( భవిష్యత్తు గ్యారెంటీ ) కార్యక్రమంలో నిరుపయోగంగా ఉన్న చేతి బోరును అక్కడి గ్రామస్తులు నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న కు చూపించారు. ప్రజల పక్షాన నిలబడ్డమే జనసేన పార్టీ బాధ్యత అని, ప్రజా సమస్యలను పరిష్కరించడమే జనసేన పార్టీ లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. కరెంటు లేని సందర్భంలో, ట్యాంకులో నీళ్లు అయిపోయిన సందర్భంలో, నీటి ఎద్దడికి గురయ్యే వారమని తెలియజేశారు. ఈ చేతి బోరును రిపేరు చేయడం ద్వారా పుష్కలంగా నీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జ్ యుగంధర్ స్థానిక కార్వేటి నగరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ వెంటనే నిరుపయోగంగా ఉన్న చేతి బోరును అందుబాటులోకి తీసుకొచ్చి, గ్రామస్తులకు నీటి సౌకర్యం కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. యుగంధర్ మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారికి సమస్యలు చెప్పిన వెంటనే, పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందుకు జనసైనికులు, గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నరేష్, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జనసేన పార్టీ నాయకులు నాదముని ఉన్నారు.

# ఘనంగా ముగిసిన ఎస్ఆర్ నాట్య కళాపరిషత్ నాటకోత్సవాలు

**తిరుపతి మేజర్ న్యూస్ :** ఎస్ఆర్ నాట్య కళాపరిషత్ 60వ వార్షిక కళోత్సవాల్లో భాగంగా మహతి కళాక్షేత్రంలో ఈనెల 18 నుంచి ఐదు రోజుల పాటు చేపట్టిన జాతీయ స్థాయి నాటక, నృత్య, భగవద్గీత పోటీలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. చివరి రోజు ఉదయం భగవద్గీత పోటీలు, సాయంత్రం పెదకాకాని గంగోత్రి, వారి పేగురాసిన శాసనం సాంఘిక నాటిక, అనంతరం కొప్పోలు పండు క్రియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రదర్శించిన పక్కంటి మొగుడు నాటిక ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తర్వాత సురభి వారు ప్రదర్శించిన భక్త ప్రహ్లాద పద్యనాటకం అలరింపజేసింది. ఈ సందర్భంగా నాటక కళా రంగం, సాహితీ రంగంలో విశేష సేవలు అందిస్తున్న మల్లేశ్వరరావు, నాయుడు గోపి, బొర్రా నరసయ్య, సత్యప్రకాష్, చిట్టి వెంకటరావు, బాలకృష్ణ, ఉప్పలూరి రఘురాంను ఆత్మీయ
పురస్కారాలతో సత్కరించి అభినందించారు.

## గణిత విద్యావేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ లో గణిత శాస్త్రవేత్త పురస్కరించుకొని గణిత దినోత్సవ వేడుక లు నిర్వహించబడ్డాయి. మొదటగా బోధనోపకరణల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనిత ఆధ్వర్యంలో పిల్లల యొక్క భాగస్వామ్యంతో ప్రదర్శన చాలా అద్భుతంగా ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మోడల్ స్కూల్ విద్యార్థులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది అలాగే మధ్యాహ్నం నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థిలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాల్ని విజయవంతం చేయడం జరిగింది. బోధనోపకరణల ప్రదర్శనలో విజేతులకి డైట్ వైస్ ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం మరియు అధ్యాపక బృందం అనిత, దేవప్రసాద్, సునీత, నిర్మల, రెడ్డి వెంకట రమణ, నాగరాజు నాయక్ పాల్గొనడం జరిగింది.

## విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**



కార్వేటి నగరం మండలం కార్వేటినగరం మేజర్ పంచా యతీ కార్యాలయం ఆవరణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం ప్రచార వాహనం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై అవగాహన కల్పించడానికి విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పంచా యతీల్లో డిజిటల్ స్క్రీన్ లో వీడియోల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించడం జరుగుతుంది. కేంద్ర ప్రభు త్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్, పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, దీన దయాళ్ అంత్యోదయ యోజన, పిఎం ఆవాస్ యోజన, పిఎం ఉజ్వల్ యోజన, పిఎం విశ్వకర్మ, పిఎం కిసాన్ సమ్మాన్, కిసాన్ క్రెడిట్ కార్డ్, పి ఎం పోషణ్ అభియాన్, జల్ జీవన మిషన్, స్వామిత్వ, జన ధన యోజన, జీవన జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం ప్రణామ్, నానో ఫెర్టి లైజర్ వంటి 17 సంక్షేమ పథకాలు పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవీ పీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ ఎంపీడీఓ మోహ న్ మురళి యువ పి ఆర్ డి లక్ష్మీపతి, మండల విద్యాశాఖ విజయ్ కుమార్ ఈవో మణి పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి సూపర్వై జర్లు ఇందిరా శ్యా మిలి, గాయత్రి మండలఅన్నిశాఖల అధికారు లు సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీకి సన్మానం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**



చౌడేపల్లి మండలం మండల విద్యాశాఖ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేట ర్‌గా బాలాజీ పనిచేస్తూ ప్రస్తుతం సహిత ఉపాధ్యాయు లుగా ఎంపిక కాబడి బి. కొత్తకోట మండలానికి బదిలీ అయిన సందర్భంగా మండల విద్యాశాఖ మరియు ఉపాధ్యాయ సంఘాల ద్వారా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. గతంలో మండల విద్యాశాఖ కార్యాలయంలో 11 సంవత్సరాలుగా కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తూ వారి సేవలు మండలానికి ఉపయోగపడినందుకు మండల విద్యాశాఖ అధికారులైన కేశవరెడ్డి తిరుమలమ్మ వారి సేవలను కొనియాడడం జరిగినది. బాలాజీ ని మండల విద్యాశాఖ సిబ్బంది మరియు ఉపాధ్యాయ సంఘాల ద్వారా సన్మానించి టీవీని బహుకరించడం జరిగినది కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు మరియు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

### ఓటరు నమోదు చేయడంలో
## నిర్లక్ష్యం వహించకండి
**- జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ డా. పోలా భాస్కర్**



**ఐరాల, మేజర్ న్యూస్:**
ఓటరు నమోదు చేసి విషయంలో బి ఎల్ ఓ లు నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ డా. పోలా భాస్కర్ అన్నారు. శుక్రవారం పూతలపట్టు మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌ని జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్, జిల్లా ఇన్ ఛార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులతో కలసి సందర్శించారు. ఈ సంధర్భంగా ఓటర్ల నమోదు ప్రక్రియపై బూత్ లెవల్ అఫిసర్లతో మాట్లాడుతూ ఫారం 6,7,8,9 ఓటర్ల నమోదులో మార్పులు, చేర్పులు సరిచూసుకోవాలని సూచించారు. మార్పులు చేర్పులు, తొలగింపులకు సంబంధించి రికార్డులను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, ఈఆర్వో శివయ్య, తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపిడిఓ గౌరి, బూత్ లెవెల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## గణితశాస్త్రంతోనే సాంకేతిక రంగాలలో వినూత్న మార్పులు



పెనుమూరు తిరుమల ఆదర్శ విద్యా భవన్ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుక నిర్వహిస్తున్న విద్యార్థులు

**పెనుమూరు, మేజర్ న్యూస్:**
గణితశాస్త్రంతోనే సాంకేతిక రంగాలలో వినూత్న మార్పులు శాస్త్రవేత్తలు తీసుకురావడం జరిగిందని మన తిరుమల ఆదర్శ విద్యా భవన్ పాఠశాల ప్రిన్సిపల్ ద్రాక్షాయని అన్నారు. శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచములో గణితం నిరంతరం మారుతున్న రంగాలలో వ్యాపారాలు, ప్రభుత్వాలు తమ నిర్ణయాలు తీసుకోవడానికి గణిత నైపుణ్యంపై ఆధారపడతాయి. ఆధునిక ప్రపంచంలో గణిత నైపుణ్యం అత్యంత సాధారణ అనువర్తనాలు వ్యాపారం, ఆర్థిక (ఫైనాన్స్) ఇంజనీరింగ్ లో ఉన్నాయి. వ్యాపారంలో, ఆర్థిక నిష్పత్తులు,ప్రకటనలను లెక్కించడానికి, సమాచారం (డేటా) విశ్లేషించడానికి, భవిష్యత్తు ఆర్థిక ధోరణులను అంచనా వేయడానికి గణిత నైపుణ్యాన్ని ఉపయోగిస్తారు. ప్రపంచములో అందరు ఏదో ఒక రూపంలో గణితం తమ జీవితాలలో వాడటం జరుగుతుంది ఆమె తెలిపారు. అనంతరం గణిత శాస్త్రంలో మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు అల్మాస్ బేగం, భరతవాణి, అనితారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పివి రావు వర్ధంతి

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:**



పెద్దపంజాణి మాల మహానాడు వ్యవస్థాపకుడు పివి రావు 18వవర్ధంతిని పెద్దపంజాణి మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పెద్దపంజాణి తాసిల్దార్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి మండల మాల మహానాడు అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ ఏ,బి,సి,డి వర్గీకరణకు వ్యతిరేకంగా పివి రావు పోరాట వాటి మాలలలో ఏబిసిడి వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అని, వర్గీకరణ వారి హక్కులకు భంగం కలిగించడమే నని పీవి రావు పేర్కొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ప్రచార కార్యదర్శి తిప్పయ్య, వివిధ మండల నాయకులు శేషాద్రిరెడ్డి, రంగప్ప, మహేష్, తిరువళప్ప, రామచంద్ర, బసవరాజు గౌడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పాడి రైతుల జీవనాధారం పాడి పశువులే



పులికల్లు గ్రామంలో పాడి రైతులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:**
నేడు పాడి రైతుల జీవనాధారం ఆడి పశువుల ఆధారంగావారికుటుంబాలను ఆదుకుంటున్నాయని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పెనుమూరు మండలంలోని పులికల్లు ,గంగుపల్లి గ్రామాల్లో నాణ్యమైన పేయ దూడల ప్రదర్శన ,ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు ఆరోగ్యకరమైన జాతి పశువులను పెంచాలని సూచించారు. శక్తివంతమైన దూడల ఉత్పత్తికి నాణ్యమైన సెమన్లు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ పరిశీలకుడు మహాసముద్రం దయాసాగర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని పాడి రైతులు నాణ్యమైన ఆరోగ్యకరమైన మేలు జాతి పశువుల ఉత్పత్తికి రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మేలు జాతి దూడల ఉత్పత్తికి సహకరించిన ఉత్తమ పాడి రైతులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డిడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ దయాసాగర్ రెడ్డి నాయకులు పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు మండల పశు వైద్యాధికారి పార్తీపన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన విజయవంతం చేయండి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**
మంత్రి పెద్ది రామచంద్రారెడ్డి ఆదివారం చౌడేపల్లి మండలం నందు పర్యటించనున్నట్లు చౌడేపల్లి వైకాపా అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు మంత్రి పెద్ది రామచంద్రారెడ్డి సందర్భంగా నేడు మండల పరిషత్ కార్యాలయం నందు కార్యకర్తలు, అదికారులు, సర్పంచ్ ఎంపీటీసీలు ప్రజా ప్రతినిదుల తో సమావేశం ఏర్పాటు చేసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్దారెడ్డి పర్యటన విజయవంతం చేయడానికి అవలంబించాల్సిన కార్యక్రమాలను షెడ్యూల్ వివరాలను తెలియజేయడం జరిగింది మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన రూట్ మ్యాప్ ప్రారంభోత్సవాలు వంటి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా జెడ్పిటీసి దామోదర్ రాజు మాట్లాడుతూ మన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పర్యటన విజయ వంతం చేయాలని ఆయన స్థానిక సర్పంచులను,యం.పి.టి.సి లను కోరారు. ఈ కార్యక్రమంలో.మంత్రి వ్యక్తిగత కార్యదర్శి మునితుకారాం, మండల అధ్యక్షులు గాజుల రామ్మూర్తి ,జడ్పిటిసి సభ్యులు దామోదయాజు, మండల సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపిపి నరసింహా యాదవ్ పంచాయతీరాజ్ ,ఏపీ ఎస్పీడీసీఎల్ ఏఈ, ఎంపీడీవో, తాహాశిల్దార్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్ వాణిజ్య విభాగం సంయుక్త కార్యదర్శి గ్రంధం మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే ఎందుకు కావాలి?

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**




చౌడేపల్లి మండలం, వెంగలపల్లి గ్రామంలో జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాయకులు, ఈ సందర్భంగా మండల వైకాపా అధ్యక్షుడు అంజిబాబు మాట్లాడుతూ వైకాపాని ఎందుకు ఎంచుకోవాలని మన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎందుకు ఎన్నుకోవాలని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అభివృద్ధి జరగకపోతే ఓటు వేయొద్దని ఆయన అన్నారు. పుంగనూరు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉన్నది మన పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చనువుతో అభివృద్ధి పథంలో నడుస్తుందని కావున మనం తిరిగి మళ్లీ వైకాపా పార్టీకి పట్టకట్టాలని అంజిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓబులేసు, జడ్పిటిసి సభ్యులు ఎన్ దామోదర్ రాజు ఎంపీపీ గాజులు రామ్మూర్తి , వైయస్సార్సిపి పార్టీ మండల అధ్యక్షులు, అంజి బాబు ,వైస్ ఎంపీపీ నరసింహ యాదవ్ , సచివాలయాల మండల కన్వీనర్ రుక్మిణమ్మ, ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, సచివాల సిబ్బంది, సెక్రటరీ లు, వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

రేపు జీ తెలుగు లో మిస్టర్ పోలిశెట్టి టెలివిజన్ లో చూసి

## బహుమతులను గెలుచుకోండి

**తిరుపతి , మేజర్ న్యూస్ :**

వారం వారం సరికొత్త సినిమాలను అందించే జీ తెలుగు లో 24 వ తేదీ ఆదివారం మరో బ్లాక్బస్టర్ సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైందని జీ తెలుగు కంపెనీ ప్రతినిధి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించనుందని,టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరోనవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథ లండన్ కు చెందిన మాస్టర్ చెఫ్ అయిన అన్విత రవళి శెట్టి (అనుష్క శెట్టి పాత్ర) జీవితం చుట్టూ తిరుగుతుంది. పెళ్లి కాకుండానే తల్లి కావాలని నిశ్చయించుకుని, స్టాండప్ కమెడియన్ సిద్ధు పొలిశెట్టి (నవీన్ పోలిశెట్టి)ని తన బిడ్డకు తండ్రిగా ఎంచుకుంటుంది. అన్విత ఉద్దేశం తెలియని సిద్ధూ ఆమెతో ప్రేమలో పడతాడు. ఆమె ఉద్దేశాల గురించి తెలుసుకుని షాక్ అవుతాడు. సిద్ధూ అన్విత నిర్ణయానికి అంగీకరిస్తాడా? అన్విత ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమేమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. అన్విత ప్రయాణం తప్పకుండా అందరి హృదయాలను హత్తుకుంటుంది.అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో మురళీశర్మ, అభినవ్ గోమఠం, నాజర్, సోనియా దీప్తి, జయసుధ, తులసి, మహేష్ఆచంట, భద్రం తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. మహేష్ బాబు పి దర్శకత్వం, వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానున్నదని పేర్కొన్నారు.

## ఆర్టీసీలో ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి

**సిపిఎస్ ఆప్షన్ వెంటనే నిలుపుదల చేయాలి**

**ఎన్ఎంయు రీజినల్ కార్యదర్శి బి ఎస్ బాబు**



**తిరుపతి మేజర్ న్యూస్ :**

ప్రజా రవాణా శాఖలో ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని వారందరికీ వెంటనే ప్రమోషన్లు కల్పించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ రీజినల్ కార్యదర్శి బిఎస్ బాబు చెప్పారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్ఎం కార్యాలయం ముందు అన్ని డిపోలలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కారం కోరుతూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా బిఎస్ బాబు మాట్లాడుతూ 2017 నుండి అరియర్స్ అందరికీ ఒకేసారి చెల్లించాలన్నారు. ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న పిల్లల అపీల్స్ ను వెంటనే పరిష్కరించాలని మెడికల్ లీవ్ లో ఉన్న ఉద్యోగులు అందరికీ వేతనం చెల్లించాలన్నారు. గ్యారేజీలలో వేళ్ల తిరుపతి ఖాళీగా ఉన్న పోస్టులను ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలన్నారు. గ్యారేజీలలో కార్మికులకు అన్ని టూల్స్ ను ఇప్పించాలన్నారు చాలా కాలంలో పెండింగ్లో ఉన్న మంత్లీ ఇన్సెంటివ్స్ వెంటనే మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. కొత్త బస్సులు లేకపోవడంతో పాత బస్సులతోనే నెట్టుకొస్తున్నామని దీంతో ప్రయాణికుల నుండి చీదరింపులు ఎక్కువయ్యాయని కావున వెంటనే కొత్త బస్సులు కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## సీతమ్స్ విద్యా సంస్థ నందు

## ఘనంగా గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు

### ప్రిన్సిపాల్ డాక్టర్. వెంకట చలపతి

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.**

నగర లోనిస్థానిక శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ నందు గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ డాక్టర్. వెంకట చలపతి అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా " ఇంజనీరింగ్ రంగంలో గణిత శాస్త్రజ్ఞుల పాత్ర " అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీలో విద్యార్థులందరూ పాల్గొన్నారని. ఈ కార్యక్రమంలో గణితం దాని ప్రాముఖ్యతను, సీతమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎన్. వెంకట చలపతి గారు బి.టెక్ సి ఎస్ ఇ , ఏ ఐ ఏం ఎల్, ఏ ఐ డి ఎస్ , ఈఈ ఈ , ఈ సి ఈ,మెకానికల్ అండ్ సివిల్ విద్యార్థులకు శ్రీనివాస రామానుజం గణిత శాస్త్ర సేవలను వివరించారు.ఈ కార్యక్రమంలో సైన్స్ అండ్ హ్యుమానిటీస్ హెడ్ డాక్టర్ బాలకృష్ణ, గణితశాస్త్రం యొక్క ప్రాముఖ్యత ఇంజనీరింగ్లో దాని సహకారం గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సీతమ్స్ అకడమిక్ డీన్ డాక్టర్. ఎం. శరవణన్, అధ్యాపకులు, ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. చైర్మన్ . కె. రంగనాదం, మేనేజింగ్ ట్రస్టీ డి ఎ. కల్పజ , సెక్రటరీ డి కె బద్రి నారాయణ , ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అభినందించారన్నారు.

# 2024 లో

# జగనన్న ప్రభుత్వమే వస్తుంది

- అందరికీ న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటాం
- అంగన్వాడీలకు గత ప్రభుత్వం కంటే మెరుగ్గా జీతాలు పెంచిన ఘనత జగనన్నదే..!
- చిరు వ్యాపారులకు రోజువారి గేటు వసూలు చేయకుండా ఫ్రీగా గేట్ పాసులు
- చిరు వ్యాపారులకు ఫ్రీగా గేటు పాసులు పంపిణి
- ఉచితంగా పాసులు ఇచ్చిన ఎంపీ, పార్లమెంట్ ప్యానల్ స్పీకర్ పెద్ది రెడ్డి మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు
- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్



**కుప్పం,మేజర్ న్యూస్:**

చిన్న పిల్లలకు,తల్లి బిడ్డలకు,గర్భిణులకు పౌష్టిక ఆహారం ఇవ్వకుండా అంగన్వాడి కేంద్రాలకు తాళాలు వేసి ధర్నా చేపట్టడం ఏ మాత్రం బాగాలేదని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్వాడీల సమ్మె కారణంగా బాలింతలు, గర్భిణీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు అన్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఐ సి డి ఎస్ ,సీడీపీఓతో, ఎం.ఇ.ఓ తో మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ ఐసిడిఎస్ కార్యక్రమము విద్యకు సంబంధించిన కార్యక్రమం మున్సిపల్ పరిధిలో అన్ని కార్యక్రమాలు ప్రజలకి అవగాహన కల్పించడానికి మీ డిపార్ట్మెంట్లు వారు చైర్మన్, వైస్ చైర్మన్ లు, వార్డ్ కౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం కి రాగానే అంగ న్వాడీ వర్కర్లకు, ఆశ వర్కర్లకు గత తెలుగుదేశం ప్రభుత్వం కంటే మెరుగ్గా జీతాలు పెంచిన ఘనత మన ముఖ్యమంత్రి దే అన్నారు. సీ.ఎం గా జగన్ మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన వెంటనే జీతాలు పెంచినప్పుడు మీరందరు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం, పూల వర్షం కురిపించింది మర్చిపోయారు అన్నారు.కొంతమంది అంగన్వాడి వర్కర్లు, సంఘాలు కొంతమంది రాజకీయ నాయకుల సూచనల ప్రకారం ఈ విధంగా ధర్నా చేయడం సరికాదన్నారు.గత పది రోజుల నుండి చిన్న పిల్లలకు, తల్లి బిడ్డలకు,గర్భిణులకు పౌష్టిక ఆహారం ఇవ్వకుండా అంగన్వాడి కేంద్రాలకు తాళాలు వేసి ధర్నా చెప్పడం ఏమాత్రం బాగాలేదని తెలియజేశారు. ఈ రోజు ధర్నాకు పాల్గొనకుండా కొంతమంది అంగన్వాడి టీచర్లు సిడిపిఓ సమక్షంలో గర్భిణులకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్లను అందించడం జరిగింది అన్నారు.కచ్చితంగా 2024 లోను జగనన్న ప్రభుత్వమే వస్తుందని.. అందరికీ న్యాయం చేసే విధంగా సీఎం నిర్ణయం తీసుకుంటా రన్నారు.కావున ప్రతి ఒక్కరికి అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు విధులుకి హాజరు కావాలని కోరుచున్నాము అన్నారు. కుప్పం మున్సిపాలిటీలోని ఫుట్ పాత్ పై పెట్టుకున్న చిన్న చిన్న అంగళ్లకు రోజువారి గేట్లు వసూలు చేయకుండా ఫ్రీగా వారికి గేట్ పాసులు అందించడం జరిగింది.వీరికి సహాయం చేయడానికి ఇంత గొప్ప మనసుతో ఆలోచించిన రాష్ట్ర విద్యుత్ మరియు అటవీ పర్యావరణ శాఖ భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, అతని తనయుడు రాజంపేట ఎంపీ మరియు పార్లమెంట్ ప్యానల్ స్పీకర్ పెద్ది రెడ్డి మిథున్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ ,కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజ్, వార్డ్ కౌన్సిలర్లు జగన్, మునిరాజ్, అరవింద్, నాగరాజు, విజయ్,సోము, మోహన్ రామ్, రంగన్న, సయ్యద్ అలీ, రాజ్ కుమార్, మరియు వార్డ్ ఇంచార్జ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య శ్రీ రెండవ దశ కు ఏర్పాట్లు పూర్తి చేయండి

**ప్రమాదకర వ్యాధులపట్ల జాగ్రత్త వహించాలి**

**క్షయ వ్యాధి నివారణ చర్యలు వేగవంతంగా చేపట్టాలి**

**ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ నివాస్**



ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ నివాస్ తో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. ప్రభావతి దేవి

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:**

జనవరి రెండో తేదీ నుంచి నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని గ్రామ సచివాలయం, వార్డు సచివాలయాల నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభించాలని దీర్ఘకాలిక వ్యాధులు, అంధత్వ నివారణకు సంబంధించిన వ్యాధులు, క్షయ వ్యాధికి సంబంధించిన వ్యాధులపై దృష్టి పెట్టాలని ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ జే. నివాస్ అన్నారు. విజయవాడ నుంచి కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో చిత్తూరు నుంచి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా .ప్రభావతి దేవి, జిల్లా అంధత్వ నివారణ అధికారిణి డా. అర్పిత, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్, డి ఎం ఓ శ్రీనివాసన్, డాక్టర్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి రిజిస్ట్రేషన్లు గ్రామ వార్డు సచివాలయాలలో ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిన విధంగా వారానికి మంగళ, శుక్ర వారాలలో రెండు క్యాంపులు ఉండేటట్లు చూసుకోవాలన్నారు. 25 వారాల పాటు నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రామస్థాయిలో ఈవోపీఆర్డీలు ఎంపీడీవోలు పట్టణాలలో కమిషనర్లు ఇతర వైద్య సిబ్బంది ప్రణాళికలు చేసి వాలంటరీల ద్వారా డోర్ టు డోర్ సర్వే నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను పరిశీలించి వైద్య సిబ్బంది వారికి కావాల్సిన పరీక్షలు నిర్వహించి క్యాంపులను నిర్వహించాలని అన్నారు. వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులు సమకూర్చుకోవాలని సందర్భంగా ఆయన అన్నారు. ఆరు నెలల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఇందులో ప్రధానంగా క్రానిక్ వ్యాధులు , కంటి జబ్బులు, క్షయ వ్యాధికి సంబంధించి, లెప్రసీ కి సంబంధించి, ఎల్ సి డి సి కి సంబంధించి ప్రత్యేకమైన చికిత్సలు నిర్వహించాలని ప్రత్యేక వైద్యుల అందుబాటు గుర్చించి ఆ ప్రకారం క్యాంపు ల కార్యక్రమం చేయాలని అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ కి సంబంధించిన నూతనంగా వచ్చిన కార్డుల పంపిణీ కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

కాణిపాకం ప్రమాణాల స్వామివారి సేవలో

## పలువురు ప్రముఖులు



**ఐరాల, మేజర్ న్యూస్:**

సత్య ప్రమాణాలకు ప్రసిద్ధి కాంచిన కాణిపాకం స్వయంభుశ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ సుబ్బారెడ్డి సత్తి, ,కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సోమశేఖర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్,భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, శాసనసభ మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి ఎంఎల్సీలు కుటుంబ సమేతంగా వేరు వేరుగా శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఈవో ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి,సూపర్ డెంట్ కోదండపాణి, అర్చకులు,వేదపండితులు స్వాగతం పలికారు.తరువాత వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు.అనంతరం వారికి వేదపండితులు అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్, ఎఈఓ,లు చేతులు మీదగా స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేషవస్త్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలో చిత్తూరు డిఎస్పీ శ్రీనివాస మూర్తి, చిత్తూరు వెస్ట్ సి ఐ రవి శంకర్ రెడ్డి, ఐరాల మండల, టెంపుల్ ఇన్ స్పెక్టర్లు రమేష్ విగ్నేష్, కాణిపాకం ఎస్ ఐ శ్రీనివాసులు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నారా లోకేష్ పై భారీ కుట్రకు తెర తీసిన జగన్మోహన్ రెడ్డి.

**వైసీపీ ప్రభుత్వ తీరును తప్పుపడుతున్న రాష్ట్ర ప్రజలు.**

**జగన్ కు ఓటమి భయం...**

**తిరుపతి టిడిపి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్**

**తిరుపతి మేజర్ న్యూస్ :**



ఓటమి భయంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చట్టాలను చుట్టాలుగా మలుచుకుని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు పై తప్పుడు కేసులు బనాయిస్తు, ఆయన్ను ఇబ్బంది పెట్టేందుకు కుయుక్తులు పన్నుతున్నారంటూ తెలుగు దేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షు లు నరసింహ యాదవ్ ఫైర్ అయ్యారు. ఈ అంశమే లోకేష్ పై జగన్మోహన్ రెడ్డి భారీ కుట్రకు తెరతీస్తున్నారనే విషయం తమకు అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఇలాంటి నీతిమాలిన చర్యలకు పూనుకోవడం సబబు కాదని హితోపలికారు. లోకేష్ బాబు విషయంలో సిఐడి అనుసరిస్తున్న విధానాన్ని తప్పుపట్టిన టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ స్పందించారు. తమ యువ నేత నారా లోకేష్ బాబు ఎక్కడా చట్టాలను ఉల్లంఘించలేదని, న్యాయస్థానం ఆదేశాల మేరకే నడుచుకుంటూ ప్రసంగాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎర్ర బుక్కు చూపుతూ అధికారులను భయపెడుతున్నారంటూ సీఎం జగన్ ఆదేశాలతో సిఐడి అధికారులు చట్టాలను ఉల్లంఘించడం సరికాదన్నారు. గతంలో న్యాయస్థానాలు మొటికాయలు వేసినా రాష్ట్ర ముఖ్య మంత్రికి బుద్ధి రాకపోవడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా కక్ష సాధింపు చర్యలు మానుకొని చట్టాలను గౌరవించాలని, న్యాయస్థానాల ఆదేశాలను పాటించాలని నరసింహ యాదవ్ సూచించారు. సీఎం జగన్ చర్యలను చూస్తుంటే ఆయనకు ప్రజాస్వామ్యంపై గౌరవం లేదనలేదనే విషయం అర్థమవుతుందన్నారు. వైసిపి ప్రభుత్వ పోకడ లను రాష్ట్ర ప్రజలు అసహించుకుంటున్నా, రాష్ట్ర ముఖ్యమంత్రి తన వైఖరిని మార్చుకోకపోవడం శోచనీయమన్నారు. రాజ్యాంగానికి లోబడి, ప్రజాస్వామ్యతంగా నడుచుకుంటున్న తెలుగుదేశం పార్టీని ఇబ్బందులకు గురిచాలని చూస్తే సీఎం జగన్ ప్రజాకోర్టులో కొట్టుకుపోతారని నరసింహ యాదవ్ హెచ్చరించారు.

# టీడీపీ తోనే నాయి బ్రాహ్మణుల అభివృద్ధి

**- నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసమే...బి.సి.బరోసా బాట**

**- రాష్ట నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారాం**

**కుప్పం,మేజర్ న్యూస్:**

నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసమే...బి.సి.బరోసా బాట కార్యక్రమాన్ని తెచినట్లు రాష్ట నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారాం పేర్కొన్నారు.కుప్పం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ' నాయి బ్రాహ్మణులకు జగన్ ప్రభుత్వం చేసిన ద్రోహాలు 'పత్రికను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ ఇంఛార్జి పి.ఎస్.మునిరత్నం, రాజ్ కుమార్, ప్రేమ్ కుమార్ ల చేతుల మీదుగా ఆవిష్కరణ చచేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నాయి బ్రాహ్మణులకు దగా,ద్రోహం తప్ప చేసింది ఏమీ లేదని ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికీ రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. సుమారు పది లక్షల మంది నాయి బ్రాహ్మణులు ఉంటే చేదోడు పేరుతో పదివేలు చేతులో పెట్టి విద్యుత్తు రాయితీనీ రద్దు చేశారు అన్నారు. క్షవర వృత్తి దారులకు ఉన్న నాయి బ్రాహ్మణులని జగన్ రెడ్డి స్ట్రీట్ వెండర్స్ గా గుర్తించడం ద్వారా చెత్త పన్ను, వృత్తి పన్ను, బోర్డు పన్నులు,బాదుతున్నరని విమర్శించారు. రిలయన్స్ ,స్మా ,లాంటి బహుళ జాతి




సంస్థలని దొడ్డిదారిన రాష్ట్రంలో అనుమతిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుల అన్ని విధాలుగా అభివృద్ధి చెందారు అంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని ఆయన అన్నారు.రాబోవు ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు చేసిన మోసాన్ని గుర్తు పెట్టుకొని..టీడీపి కి అండగా ఉండి కుప్పంలో అత్యధిక మెజరిటీతో చంద్రబాబు నాయుడును గెలిపించు కొంటామని ధీమా వ్యక్తం చేశారు.

# వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం..!

- తుమ్మలగుంట కల్యాణ వెంకన్న ఆలయంలో..
  ఆధ్యాత్మిక వాతావరణంలో వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు
- 5 వేల కిలోల పుష్పాలు, వేయి కిలోల పండ్లు
  వినియోగంతో.. ఆకట్టుకునే విధంగా ఫలపుష్పాలంకరణలు
- కనువిందు చేస్తున్న స్వాగతం తోరణాలు..
- మిరుమిట్లు గొలుపుతున్న విద్యుత్ వెలుగులు
- భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద పోలీసులచే పటిష్ట భద్రత

**ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,**

**తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నిరంతర పర్యవేక్షణ**



**చంద్రగిరి, మేజర్ న్యూస్**

వైకుంఠ ఏకాదశి పర్వదినంను పురస్కరించుకుని తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంది. వైకుంఠ ఏకాదశి రోజున వైష్ణవ ఆలయాన్ని దర్శించడం సాంప్రదాయం కావడంతో తుమ్మలగుంట ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. ఆలయంలో 5 వేల కిలోల స్వదేశీ, విదేశీ పుష్పాలు, వేయి కిలోల వివిధ రకాల పండ్లతో చేపట్టిన అలంకరణ ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించాయి. తుమ్మలగుంట ప్రధాన మార్గం నుంచి ఆలయంకు చేరుకునే వరకు ఏర్పాటు చేసిన తోరణాలు, విద్యుత్ వెలుగులు మిరిమిట్లు గొలుపుతున్నాయి. ఆలయ పరిసరాలతో పాటు గ్రామ శివార్ల వరకు రంగు రంగుల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీకి తగినట్లు ఆలయం వద్ద పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా భక్తులకు తాగునీటి సదుపాయం, ప్రసాదాల పంపిణీ వంటి ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టారు. తిరుమల శ్రీవారిని దర్శించుకోలేని భక్తులు, స్థానికులు అందరూ తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామిని దర్శించేందుకు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఆలయం వద్దకు భారీగా తరలి వచ్చే భక్తులకు క్రమ పద్ధతిలో దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారు.




తెల్లవారు జామున 4 గంటలకే..

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయంలో శనివారం తెల్లవారు జామున 4 గంటలకు వైకుంఠ ద్వారం తెరుచుకోనుంది. వైకుంఠ ద్వార దర్శనం సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాట్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిరంతరంగా పర్యవేక్షించారు. భక్తులకు మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. భక్తులు అందరికీ సులభంగా దర్శనం కలిగించేలా చర్యలు తీసుకున్నారు. తిరుపతి రూరల్ పోలీసులు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. వైకుంఠ ద్వారంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిని దర్శించి అనుగ్రహం పొందాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి భక్తులకు పిలుపునిచ్చారు.

**ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలు**

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు తెలుగు తల్లి విగ్రహం నుంచే వాహనాలకు అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నారు. టీటీడీ డెయిరీ ఫామ్ ఆవరణలో వాహనాలు పార్క్ చేసేందుకు స్థలాన్ని ఏర్పాటు చేశారు. అలాగే జాతీయ రహదారిపై నుంచి ఆలయంకు వచ్చే వాహనాలను తుమ్మలగుంట చెరువు వద్ద పార్క్ చేసేలా పోలీసులు స్థలాలను సిద్ధం చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా గ్రామస్తులు, శ్రీవారి భక్తులు పార్కింగ్ స్థలాల్లో మాత్రమే పార్క్ చేసి తమకు సహకరించాలని పోలీసు ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు. ఆలయంతో పాటు గ్రామ శివార్లలో జరిగే అన్ని రకాల ఏర్పాట్లను శుక్రవారం అర్ధరాత్రి వరకు ఎమ్మెల్యే చెవిరెడ్డి పర్యవేక్షించారు.

## మధ్యాహ్న భోజనం భేష్ : సర్పంచ్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భోజనం చేసిన బొమ్మేపల్లి సర్పంచ్ చొక్కా గోవిందయ్య భేష్ అన్నారు. మండలంలోని బొమ్మేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి శుక్రవారం భోజనం చేశారు. భోజనం బాగుందని , ఇటువంటి భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బొమ్మేపల్లి పంచాయతీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు సర్పంచ్ తెలిపారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం గ్రామంలోని వినాయక స్వామి గుడి నుండి మాంచాలమ్మ ఆలయం వరకు సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించినట్లు స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు రాధిక పురంధర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. గ్రామంలోని వినాయక స్వామి గుడి నుండి రోడ్డు దుస్థితిలో ఉండడంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం నారాయణస్వామి దృష్టికి ఎంపిటిసి సభ్యురాలు తీసుకొచ్చారు. దీంతో స్పందించిన డిప్యూటీ సీఎం 300 మీటర్లు పొడవు గల సిమెంట్ రోడ్డును ప్రారంభించాలని నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీంతో రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు డిప్యూటీ సీఎం నారాయణస్వామిని అభినందించినట్లు ఎంపీటీసీ తెలిపారు.

## శ్రీవారి అభిషేక సేవలో ఏపి మంత్రి



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ఏపీ మంత్రి చెల్లుబోయిన కృష్ణ దర్శించుకున్నారు. ఇవాళ వేకువ జామున శ్రీ వెంకటేశ్వర స్వామి అభిషేక సేవలో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వీరికి వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పర్యావరణ కాలుష్యం నివారణ అందరి భాధ్యత



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** పర్యావరణ కాలుష్య నివారణ అందరి భాధ్యతని తిరుపతి,ఎస్వీ యూనివర్శిటీ విద్యా సలహాదారు అబ్రహాం పేర్కొన్నారు. శుక్రవారం కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ కాలుష్యం-జీవరాశులపై దాని ప్రభావం అనే అంశంపై విద్యార లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ లెక్చరర్గా విచ్చేసినా అబ్రహం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి మాట్లాడుతూ అనేక రకాల కాలుష్యాలు, వాటి కారణాలు, ప్రభావాలు, నియంత్రణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హరిబాబు, శివరామకృష్ణ, కార్తీక్, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సమగ్ర శిక్ష ఉద్యోగస్తులను నట్టేట ముంచిన

# జగన్ సర్కార్‌కి త్వరలో తగిన గుణపాఠం నేర్పిస్తాం

**– టిడిపి నాయకులు హెచ్చరిక**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** తమ న్యాయమైన కోరికలను సాధించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఆందోళనలో భాగంగా, చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల యొక్క దీక్షా శిబిరాన్ని సందర్శించి తెలుగుదేశం పార్టీ నాయకులు తన సంపూర్ణమైనటువంటి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తన పాదయాత్రలో సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల్ని అధికారంలోకి వచ్చిన వెంటనే శాశ్వత ఉద్యోగస్తులుగా గుర్తిస్తామని చెప్పి, నమ్మించి కోట్లు వేసుకున్నటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ తర్వాత వారి యొక్క ఆందోళన పెడ చెవిన పెట్టి, వాళ్ళ హామీని మరచి, ఈరోజు వాళ్ళని నట్టేట ముంచడం జరిగిందని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు చేస్తున్న అమూల్యమైనటువంటి సేవల్ని గుర్తించే పెద్ద మనసు ఈ ముఖ్యమంత్రి కి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఆందోళన కార్యక్రమాలు జరుగుతుంటే ముఖ్యమంత్రి బర్త్ డేలు చేసుకుంటూ, తాడేపల్లి కోటలో పొగడ్తలు, పొగిడించుకుంటూ... కాలక్షేపం చేస్తున్నారని అన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు కలెక్టర్ కార్యాలయం ఎదుట చేస్తున్న దీక్షకు మద్దతు సంపూర్ణ మద్దతు తెలిపిన టీడీపీ నాయకులు

రోమ్ నగరం తగలబడి పోతుంటే... నీరో చక్రవర్తి ఫిడెల్ వాయిస్తున్నట్టు ఈ పాలన ఉందని. సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు చేస్తున్న పోరాటానికి, న్యాయమైన డిమాండ్లను, వెంటనే ఆమోదించాలని అన్నారు. ఉద్యోగస్తులు చేస్తున్నటువంటి ఈ పోరాటానికి పోలీసుల్ని అడ్డపెట్టుకొని భయాందోళన గురి చేయటం, వారి ఉద్యోగస్తులనుండి తొలగిస్తానని, హెచ్చరించడం హేయమని అన్నారు. ఈ రాష్ట్రాన్ని పోలీసులు పరిపాలిస్తున్నారేమో అని అనుమానం కలుగుతుందని అన్నారు. తక్షణం సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకి మద్దతుగా వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, తక్షణం హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, గ్రేట్ డ్యూటీ కల్పించాలని. ఈపీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలని, సమగ్ర శిక్ష లో ఉన్నటువంటి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, పని భారం తగ్గించాలని. మరణించినటువంటి ఉద్యోగుల కుటుంబాలు ఆదుకోవాలని, కారుణ్య నియామకం చేపట్టాలని,తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. 90 రోజుల్లో అధికారంలోకి వస్తుందని, వచ్చిన వెంటనే మీ సమస్యలని పరిష్కరించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ యొక్క ఆందోళన కార్యక్రమంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, క్రిస్టియన్స్ అధ్యక్షుడు మేషక్, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి అమరేంద్ర నాయుడు, చిత్తూరు రూరల్ పార్టీ ప్రెసిడెంట్ సాసికర్ బాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజా, క్రిస్టియన్స్ నియోజకవర్గం పార్లమెంట్ ఎస్సీ సెల్ సెక్రెటరీ సురేష్, కందస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.. ఇవాళ ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, ఏపి మంత్రులు నాగేశ్వరరావు, అంబటి రాంబాబు, మ్యూజిక్ డైరెక్టర్ మణిశర్మ, సింగర్ కోటి, ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి, తితిదే మాజీ జేఈవో శ్రీనివాసరాజు వేరువేరుగా స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వీరికి వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## క్రిస్మస్ సందర్భంగా సపోర్ట్ సంస్థ ద్వారా అన్నదానం

**బుచ్చినాయుడు కండిగ, మేజర్‌న్యూస్:** మండలంలోని నిరాశ్రయుల వసతి గృహములోని షుమారు 50 మందికి క్రీస్తు సంఘము వారు క్రిస్మస్ సందర్భంగా భోజనాలు పంచి పెట్టడం జరిగినది. నిరాశ్రయుల హోం లో ఉన్న వారందరూ వివిధ ప్రాంతాలలో భిక్షాటన




చేస్తూ జీవనం చేసేవారని, వీరికి ఎవరూ లేరని సపోర్ట్ సంస్థ డైరెక్టర్ జోసెఫ్ రాజు తెలియ జేశారు. ప్రతి క్రిస్మస్ పండుగకు క్రీస్తు సంఘము వారు ఇక్కడి నిరాశ్రయులకు భోజనాలు ఏర్పాటుచేయడం మాకు ఎంతో సంతోషమని తెలియజేశారు. అలాగే ఎవరైనా వారిపుట్టిన రోజు సందర్భంగా లేక వివాహ దినము సందర్భంగా మీ శుభ దినాలలో నిరాశ్రయులకు ఒక పూట భోజనాలు ఏర్పాటు చేయవచ్చని తెలియజేశారు. అలాగే బుచ్చి నాయుడు కండ్రిగ క్రీస్తు సంఘము సువార్తికులు ఎం. సురేష్ బాబు మాట్లాడుతూ నిరాశ్రయులైన ఇలాంటి వారికి మన మంచి హృదయంతో సహాయం చేస్తే భవిష్యత్తులో మనకు తప్పక మేలు జరుగుతుందని తెలియజేశారు. అలాగే చిత్తూరు మేయర్ కూడా నిరాశ్రయులకు దుప్పట్లు పంచి పెట్టి కేక్ ను కట్ చేసి ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సపోర్ట్ సంస్థ డైరెక్టర్ పి జోసెఫ్ రాజు బుచ్చినాయుడు కండ్రిగ క్రీస్తు సంఘం సువార్తికులు ఎం సురేష్ బాబు మరియు సంఘ సభ్యులు ప్రేమ్ రాజ్ శుభావన తదితరులు పాల్గొనడం జరిగింది.

## సకల శాస్త్రాలకు మూలం గణితం




**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ప్రపంచంలోని సకల శాస్త్రాలకు మూలాధారం భారతీయ వేదగణితమని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు పేర్కొన్నారు.శుక్రవారం మండలంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం ప్రపంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి ఘనంగా నిర్వహించారు.గణితంలో చురుకుగా ఉండే విద్యార్థులు మంచి దశకు చేరుకుంటారని గణితం పట్ల భయాన్ని వీడాలని హెచ్.ఎం కేశవులు విద్యార్థులకు ఉద్బోధించారు. విద్యార్థులు 50కి పైగా వివిధ గణిత నమూనాలను ప్రదర్శించారు.వ్యాసరచన, రంగోలి, గణిత ప్రయోగాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులందించారు.గణిత ఉపాధ్యాయులు వెంకటరమణయ్య , రంజిత్ కుమార్ శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు , ఆయన సాధించిన గణతులను వివరించారు.వేద గణితం సకల శాస్త్రాలకు ఆధారమంటు పది విద్యార్థులు రూపొందించిన వృక్ష చిత్రం ఆకట్టుకుంది.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, గాయత్రీ దేవి, అరుణకుమారి, హేమారెడ్డి ఉపాధ్యాయులు హరిత, సరస్వతి, మాలతి, సుమతి, ఆశ, సుబ్రమణ్యం రెడ్డి, వెంకట రమణయ్య, దేశయ్య, చిన్నయ్య చెట్టి, ఢిల్లీ బాబు, తిరుమల రాజు, రంజిత్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేయాలి

**- అంగన్వాడి కార్యకర్తలు ఒంటి కాలపై నిరసన**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** అంగన్వాడి కార్యకర్తలుగా పనిచేస్తున్న సిబ్బంది గౌరవ వేతనం మాకొద్దు కనీస వేతనం ఇవ్వాలి ఇవ్వాలంటూ 11 రోజులుగా వివిధ నిరసనలో నిర్వహిస్తున్న ప్రభుత్వ స్పందించకపోవడం దారుణమని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కోదండరామన్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి గాండ్ల మెట్ట కూడలి వరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం వేతనం 26,000 ఇవ్వాలి, పాదయాత్రలు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి, సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా వేతనం ఇవ్వాలి, అంగన్వాడి కేంద్రాలను తాళాలు పగలగొట్టి వాలంటీర్లు సచివాలయ సిబ్బంది విధులు నిర్వహించడం దారుణం ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా ప్రతినిధులు గృహాలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మమత, వల్లి, ఉమా,రాణి, యువరాణి మంజుల సుధారాణి లక్ష్మి చెంచులక్ష్మి రెడ్డమ్మ, ఎస్ఆర్ పురం, వెదురుకుప్పం కార్వేటినగరం, మండల అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

# ఎంపీలు సస్పెన్షన్ అప్రజాస్వామికం

**: ఇండియా కూటమి**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** పార్లమెంట్‌లో జరిగిన పొగ బాంబు దాడి ఘటన-భద్రతా వైఫల్యాలను ఎండగట్టిన ఇండియా కూటమి ఎంపీల సస్పెన్షన్ అప్రజాస్వామికమనీ, ఇది పార్లమెంటు చరిత్రలో చీకటి రోజుగా ఇండియా కూటమి నాయకులు అభివర్ణించారు. ఇండియా కూటమి ఎంపీల సస్పెన్షన్ కు వ్యతిరేకంగా ఆ కూటమి నాయకులు శుక్రవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బత్తెయ్యనాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అంగేరి పుల్లయ్య సంయుక్తంగా మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకొని బిజెపి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తోందంటూ మండిపడ్డారు. దేశ అభివృద్ధిని, సమగ్రతను కాలరాసి కార్పొరేట్లకు కొమ్ము కోస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ఎంపీ గేట్ పాస్ తో యువకులు పార్లమెంట్ లోకి చొరబడితే..! భద్రత వైఫల్యాలను ప్రతిపక్ష పార్టీలు ఎండగడితే..! బాధ్యుడైన బిజెపి ఎంపీ ని సస్పెండ్ చేయాల్సింది పోయి, ఇండియా కూటమి ఎంపీలను ఎలా సస్పెండ్ చేస్తారు అంటూ ప్రశ్నించారు. ఇది బిజెపి ద్వంద వైఖరికి అసలైన నిదర్శనమనీ, పార్లమెంటుపై పొగ పాము బాంబు దాడికి బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, వేణు, సిపిఐ నాయకులు జనమాల గురవయ్య, మించల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరిపురం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం

**పుత్తూరు, మేజర్ న్యూస్:**

విజయపురం మండలం శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూల దండలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ మాట్లాడుతూ గణితంలోని 1728 గమ్మత్తులను, ప్రాముఖ్యతను గూర్చి మరియు విద్యార్థులు నిజజీవితంలో గణితం పట్ల మక్కువను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన గణిత ప్రదర్శనలను, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ చంద్రిక, సునీత ,వెంకమ రాజు, జ్ఞాన ప్రసాద్, వెంకటేశు, విజయకుమార్, విజయవర్మ రాధాకుమారి విద్యార్థులు పాల్గొన్నారు.



# ఈనెల 27 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

**పుత్తూరు, మేజర్ న్యూస్:** మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు ఈనెల 27 నుంచి సమ్మె నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ కార్యదర్శి మహేష్ తెలిపారు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సమ్మెకు సంబంధించి సమ్మె నోటీసును మున్సిపల్ మేనేజర్ కు అందించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, అంతవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి జీవో నెంబర్ 30 సవరించి సిల్డ్,అన్ స్కిల్డ్,సెమీ స్కిల్డ్ వేతనాలు పెంచాలని, డ్రైవర్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకి ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే పార్క్ వర్కర్లు,స్కూల్ స్వీపర్లకు



తదితరులకు హెల్త్ అలవెన్స్ అందివ్వాలని, కనీస వేతనాలు 26వేల రూపాయలు చెల్లించాలని, కరోనా విపత్తులో పనిచేసే మరణించిన కార్మికుల కుటుంబాలకు 50 లక్షల రూపాయలు చెల్లించాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవుల ఎన్కాష్మెంట్ సత్వారం విడుదల చేయాలని జిపిఎఫ్ ఖాతాలు తెరవాలని, టైం స్కేల్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 30 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం 18,500 సాంఘిక భద్రత కల్పించాలని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగించాలని 62 సంవత్సరాలు నుండి రిటైర్మెం ట్ అయిన ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు చెల్లించా లని తదితర డిమాండ్లపై సమ్మె నిర్వహిస్తున్న ట్లు వారు తెలిపారు. ఈసమావేశంలో ఏఐటీయూసీ పుత్తూరు ఉపాధ్యక్షులు గోపి,మున్సిపల్ కార్మికులు అంకయ్య, విజయ్, గణేష్ యాకోబు నాగ మణి గోవింద స్వామి, మునెమ్మ, జ్యోతి ,తదితరు కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా గణిత దినోత్సవం

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:**



జయంతిని పెద్దపంజాణి మండలం నాగిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా రామానుజన్ గురించి ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి మాట్లాడుతూఅపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తి ప్రతిష్టలను ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అని, ప్రపంచం అనుసరిస్తున్న దశాంశమాన పద్ధతిని వేల సంవత్సరాల క్రితమే భారతీయులు వినియోగించగా మనదేశం నుంచి అటువంటి గొప్ప గుర్తింపు పొందిన వ్యక్తి రామానుజన్ అని కొనియాడారు.రామానుజన్ చనిపోక కొన్నిరోజుల ముందు ప్రొఫెసర్ హార్టీ రామానుజన్‌ని చూసేందుకు ఇండియాకు వస్తే అప్పుడు హార్డీ వచ్చిన ట్యాక్సీ నంబర్ 1729 ఆ నంబర్ గురించి మాట్లాడుతూ.. ఈ నంబర్ చూడడానికి డల్‌గా ఉందని ఆ సంఖ్య గురించి ఆసక్తికర విషయాన్ని చెబుతాడు రామానుజన్. రెండు సంఖ్యల ఘనాల మొత్తాన్ని రెండు వేరువేరు విధాలుగా చెప్పగలిగే సంఖ్యల్లో ఇది అన్నింటి కంటే చిన్నది అని చెబుతాడు.ఇలాంటి సంఖ్యలు 50,00,000లో 101 మాత్రమే ఉన్నాయని రెండు ఘనాల మొత్తం రెండు విధాలుగా రాయగల్గిన సహజ సంఖ్యలలో కనిష్ఠ సంఖ్య 1729 కాబట్టి ఈ విషయాన్ని తెలుసుకున్న హార్డీ, తీవ్రమైన అనారోగ్యంతో మంచాన ఉండి కూడా హార్డీకి 1729 సంఖ్య ప్రత్యేకతను చెప్పిన కారణంగా ఈ సంఖ్యను రామానుజన్ సంఖ్య అని పిలుస్తారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు 1729 అనే సంఖ్య ఆకృతిలో కూర్చుని ఉండడం చూపరులనుఆకట్టుకుంది.కార్యక్రమం లో ఉపాధ్యాయులు మాధవన్, గంగాధర్,రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు సమ్మె మరింత ఉధృతం..జాతీయ రహదారిపై రాస్తారోకో



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం అంగన్వాడీలు నిరవధిక సమ్మె ఉధృతమవుతోంది. సమ్మె 11వ రోజుకు చేరుకున్నా సరే ఏమాత్రం 'తగ్గేదేలే' అంటూ అంగన్వాడీలు రెట్టించిన ఉత్సాహంతో తమ పోరాటం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో అంగన్వాడీలు శుక్రవారం స్థానిక ఏపీ సీడ్స్ సర్కిల్ పూతలపట్టు-నాయుడు పేట జాతీయ రహదారిపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. ఓ అన్నగా నిన్ను నమ్మినందుకు అందర్నీ రోడ్డులో నిలబెట్టావు కదా జగనన్నా అంటూ అంగన్వాడీలు విమర్శించారు. మా న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారమయ్యే వరకు సమ్మె ఆపమని స్పష్టం చేశారు. ఒకటో, రెండో హామీలను అమలు చేస్తామని చెప్పి అంగన్వాడీలను బుజ్జగించే ప్రయత్నం మానుకోవాలనీ, ప్రతి డిమాండ్ నెరవేరే దాకా వెనక్కి తగ్గమని హెచ్చరించారు. సీఐటీయూ నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గంధం మణి, వేణు, రేవతి, పుష్ప, సౌజన్య, ఐఎఫ్ టీయూ నాయకులు భారతి, సక్కుభాయమ్మ, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనం విశ్వభారతి స్కూల్లో కరస్పాండెంట్ . హెడ్మాస్టర్ శోభా శ్రీధర్ ఆధ్వర్యంలో శ్రీశ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గణిత శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు గణిత శాస్త్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను శ్రీనివాస రామానుజన్ గారి జయంతి జరుపుకోవడానికి గల కారణాలను విద్యార్థులకు వివరించారు. కరస్పాండెంట్ శ్రీ ధర్ మాట్లాడుతూ గణిత శాస్త్రాన్ని సులభ మార్గంలో ఎలా నేర్చుకోవచ్చునో ప్రపంచానికి తెలియజేసిన మేధావులలో శ్రీనివాస్ రామానుజన్ ఒకరు అటువంటి మహనీయులు యొక్క అడుగుజాడల్లో మీరు కూడా ప్రయాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని . తెలిపారు. గణిత శాస్త్రానికి సంబంధించిన ప్రాజెక్టులను చార్టులను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువగలం సక్సెస్‌తో బెంబేలెత్తిపోతున్న వైసిపి నాయకులు!

**-90 రోజుల్లో వైసీపీ కార్యాలయానికి టులెట్ బోర్డ్**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఎన్ని అవాంతరాలు సృష్టించిన... విశాఖపట్నంలో జరిగిన యువకులం సదస్సుకి జనం పోటెత్తారని టిడిపి నాయకులు అన్నారు. విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు అందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఎంతో ప్రయాసాలకు ఓర్చి ఎన్ని కష్టాలు ఎదురైనా చిత్తూరు జిల్లా నుండి వేలాదిమంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తమ సొంత పనులు వదులుకొని పాదయాత్ర ముగింపుకి సంఘీభావం తెలియజేశారని అన్నారు. సదస్సుకి జనం ఉప్పొంగడంతో మతిపోయి, వైసిపి నాయకులు రోజా, కొడాలి నాని, అంబటి రాంబాబు, సజ్జల రామకృష్ణారెడ్డి మతిపోయి పిచ్చి పిచ్చి వాగులు వాగుతున్నారని అన్నారు. సదస్సుకే లక్షలాదిగా జనం రావడంతో నాయకుల గుండెల్లో గుబులు పట్టుకున్నదని అన్నారు.90 రోజుల్లో వైసీపీ కార్యాలయానికి టూలేట్ బోర్డు పెట్టడం ఖాయమని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, క్రిస్టియన్స్ అధ్యక్షుడు మేషాక్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో తెలుగు చలనచిత్ర సంగీత దర్శకుడు

**- దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**



**సంగీత దర్శకుడుకు శివయ్య చిత్రపటం అందిస్తున్న దేవస్థానం చైర్మన్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు తెలుగు చలనచిత్ర సంగీత దర్శకుడు సాలూరి కోటేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు, శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు , వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి మరియు దేవస్థానం అధికారులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# యువ ఓటర్ల నమోదులో
# చిత్తూరు జిల్లా యంత్రాంగం పనితీరు అభినందనీయం

**కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమీషనర్ జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్**

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:**

యువ ఓటర్ల నమోదు ప్రక్రియ లో చిత్తూరు జిల్లా యంత్రాంగం పనితీరు అభినందనీయమని కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్, జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ డా. పోలా భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ-2024 పై కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి. శ్రీనివాసులు,డి ఆర్ ఓ ఎన్. రాజ శేఖర్ లతో కలసి ఏఈఆర్ఓ లు, తహశీల్దార్లు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు.



జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీనివాసులు, ఆర్డీవో చిన్నయ్య నగరపాలక సంస్థ కమిషనర్ అరుణతో మాట్లాడుతున్న కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్, జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్.

ఈ సందర్భంగా కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్, జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ డా. పోలా భాస్కర్ మాట్లాడుతూ యువ ఓటర్ల నమోదు ప్రక్రియలో చిత్తూరు జిల్లా లో స్వీప్ ఆక్టివిటీస్ ని ముమ్మరంగా నిర్వహించి 19,448 మంది నూతనంగా ఓటర్లుగా నమోదు చేయడం అభినందనీయమన్నారు. ఓటు నమోదుకు సంబంధించి అందే ప్రతి క్లెయిమ్ లను క్షుణ్ణంగా ఇంటింటికి వెళ్లి పరిష్కరించాలని తెలిపారు. దీంతోపాటు డిసెంబర్ 9 వరకు అందిన క్లెయిమ్ లు అన్నింటిని నాణ్యతతో పరిష్కరించాలని, ఎపిక్ కార్డుల ముద్రణ ప్రక్రియ మరియు పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి ఓటరుకు అందజేయాలన్నారు . ఎపిక్ కార్డ్ లో ఫోటోలు క్లారిటీగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2024 ప్రక్రియకు సంబంధించి సంబంధిత ఈఆర్ఓ లు, ఏఆర్ఓ లు, తహశీల్దార్లు, బిఎల్ఓ లు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో క్లెయిముల పరిష్కారంలో బిఎల్ఓ లు, బిఎల్ఏ లు సమన్వయంతో పని చేయడం ద్వారా బూత్ స్థాయిలోనే సమస్యల పరిష్కారం జరుగుతుందన్నారు. రాజకీయపార్టీలప్రతినిధులసందేహాలనునివృత్తి చేస్తూఅభ్యర్థనలను పరిష్కరిస్తామన్నారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ క్లెయిమ్ ల పరిష్కారంలో భాగంగా ఫార్మ్-6,7,8లకు సంబంధించి ఉన్న పెండెన్సీని పరిష్కరిస్తామన్నారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని 7 నియోజక వర్గాలలో మొత్తం 15,45,666 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 7,63,671 మంది పురుషులు, 7,81,887 మంది స్త్రీ ఓటర్లు, 108 మంది ట్రాన్స్ జెండర్లు, 3,486 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, 1,762 పోలింగ్ స్టేషన్ లకు 1,762 బిఎల్ఓ లను, ప్రతి 10 పోలింగ్ స్టేషన్ లకు ఒకరు చొప్పున 176 సూపర్ వైజర్ లను నియమించడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితా సవరణను పారదర్శకంగా చేసి 05 జనవరి 2024 న తప్పులు లేని తుది జాబితాను విడుదల చేయడానికి కృషి చేస్తామన్నారు.

## కొత్త ఓటర్ల నమోదు ఎలా చేశారు

**చిత్తూరులో ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ తనిఖీ**



బిఎల్వోలను ఎలక్టోరల్ రోల్ ఎలా చేశారు అని ప్రశ్నిస్తున్న పోలా భాస్కర్ తనిఖీ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

కొత్త ఓటర్ల నమోదు ఎలా చేశారు దరఖాస్తులు చూపించండి నిర్దేశించిన చెక్ లిస్ట్ ప్రకారం దరఖాస్తులు స్వీకరించారా క్లైముల పరిష్కారం కోసం డోర్ టు డోర్ వెరిఫికేషన్ ఏలా చేశారు. అంటూ రాష్ట్ర ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ బిఎల్వోలను ప్రశ్నించారు. ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ -2024 కార్యక్రమంలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు, సవరణల కోసం అందిన దరఖాస్తులను పరిష్కారించిన విధానాన్ని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు శుక్రవారం నగరపాలక సంస్థ పరిధిలో కట్టమంచి నగరపాలక పాఠశాలలో 18, 19 పోలింగ్ కేంద్రాల్లో తనిఖీ చేశారు. సందర్భంగా కొత్త ఓటర్ల నమోదు కోసం అందిన ఫారం -6, ఓటర్ల తొలగింపు, సవరణల కోసం అందిన ఫారం -7, 8 దరఖాస్తులను ఏ విధంగా పరిష్కరించారు? డోర్ టు డోర్ వెరిఫికేషన్ ఎలా జరిగింది. దరఖాస్తుల్లో అన్ని దస్త్రాలు సక్రమంగా జత చేశారా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దరఖాస్తులు సిద్ధం చేసిన విధానం, పరిష్కరించిన తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ పరిధిలో బిఎల్వోలు బాగా పనిచేశారని మెచ్చుకున్నారు. నగర పాలక సంస్థ పరిధిలో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల నమోదు అవగాహన కార్యక్రమాలు, కళాశాల స్థాయిలో నిర్వహించిన అవగాహన, ఓటర్ల నమోదు కార్యక్రమాలను ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ రోల్ అబ్జర్వర్ కు వివరించారు. నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన స్వీప్ కార్యక్రమాలపై రోల్ అబ్జర్వర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, సహాయ కమిషనర్ గోవర్ధన్, సీఎంఎం గోపి, తాహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గణిత పఠనం ద్వారా మేధోసంపత్తి సాధ్యం : ప్రిన్సిపల్ జయంతి

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**



గణిత శాస్త్ర అధ్యయనం ద్వారా మేధో సంపత్తి పెంపొందుతుందని కేశవరెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ జయంతి పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ సందర్భంగా ఆ పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు కేశవరెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జయంతి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల అభ్యసననుండే గణితం పై మంచి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గణిత శాస్త్రం నేర్చుకోవడం ద్వారా మీదో సంపత్తి కాకుండా దేశ ఆర్థిక ప్రగతి అభివృద్ధిలో కీలక భూమిక పోషించవచ్చునని అన్నారు. మనదేశంలో ఎందరో గణిత శాస్త్రమేధావులు దేశానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టారని అన్నారు. గణిత శాస్త్ర మేధావులైన శ్రీనివాస రామానుజన్, ఆర్యభట్ట, శకుంతలా దేవి, భాస్కర్ లాంటి వారి అడుగుజాడల్లో విద్యార్థులు నడిచి వారిని స్ఫూర్తిగా తీసుకొని గణిత శాస్త్రంలో రాణించాలని అన్నారు. తమ పాఠశాలలో గణిత శాస్త్రాన్ని బోధించేందుకు అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా విద్యార్థులకు గణిత శాస్త్ర బోధన కల్పిస్తున్నామని అన్నారు. ఎగ్జిబిషన్ ద్వారా ఇతర తరగతుల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. అనంతరం గణిత మేధావులైన శ్రీనివాస రామానుజన్ ఆర్యభట్ట శకుంతలాదేవి భాస్కర్ తదితరుల వేషధారణతో విద్యార్థిని విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం హరిత, కిరణ్, కిషోర్, నజీర్, ప్రేమలత, యోగానంద, శాంత కుమారు, సతీష్, శోభ ,ప్రియదర్శిని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### కాణిపాకం గణనాధుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

**ఐరాల,(మేజర్ న్యూస్)**

కాణిపాకం స్వయంభుశ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని శుక్రవారం కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హెచ్ బి ప్రభాకర్ శాస్త్రి, అలాగే శ్రీకాకుళం జిల్లా టెక్కిలి ఎమ్మెల్యే అచ్చం నాయుడులు కుటుంబ సమేతంగా వేరు వేరుగా దర్శించుకున్నారు. స్వామివారి సందర్శనార్థం విచ్చేసిన వారి కి ఆలయ సంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ,ఆలయ ఎఈఓ హరిమాధవ రెడ్డి, సూపర్ డెంట్లు కోదండపాణి, వాసు, అర్చకులు,వేదపండితులు స్వాగతం పలికారు. తరువాత వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. అనంతరం వారికి వేదపండితులు అశ్వరచన చేసినతరువాతవారికి ఎఈఓ చేతులు, మీదగా స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేషవస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్ చిత్తూరు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వినియోగదారులు దినోత్సవం సంబరాలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**




జాతీయ వినియోగదారులు దినోత్సవం సందర్భంగా తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ వినియోగదారులు దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా విచ్చేసినటువంటి తిరుపతి జిల్లా వినియోగదారులు వివాదాల పరిష్కార కమిషన్ జడ్జి పార్థసారధి, మెంబర్స్ శశిధర్ రెడ్డి , స్నేహలత రెడ్డి అలాగే జిల్లా సివిల్ సప్లై అధికారి రఘువీర్ మల్కర్ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వినియోగదారులు వారికి ఉన్నటువంటి హక్కులు, బాధ్యతలు విని-యోగదారులు రక్షణ చట్టం - 2019 వాటి పైన పూర్తి అవగాహనా కలిగి ఉండాలని, అనైతిక వ్యాపారాలు తప్పు దోవ పట్టించే ప్రకటనలను అరికట్టడానికి ఈ చట్టం రక్షణగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథిగా అడ్వకేట్ తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ అడ్వకేట్ అసోసియేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (ఆశ్ర) అరికింబేడు మునిశేఖర్ మాట్లాడుతూ మోసపూరిత ప్రకటనలో కనిపించే సెలబ్రిటీలపై మరే ప్రకటనలోనూ కనపడకుండా వినియోగదారుల చట్టం ప్రకారం ప్రభుత్వం మూడేళ్లు నిషేధం విధిస్తుంది అన్నారు, వస్తువు కొనుగోలు గురించి మాట్లాడుతూ వినియోగదారుడు ప్రతి వస్తువును కొనుగోలు చేసే ముందు మ్యానుఫ్యాక్చరింగ్ డేట్,ఎక్స్పైరీ డేట్, ఎమ్మార్పీ ధరలు, వంద రూపాయలు కంటే పైబడి కొనుగోలు చేసినటువంటి వాటికి కంప్యూటర్ ఆపరేటింగ్ బిల్ తీసుకోవాలని కోరారు, వస్తు సేవల గురించి మాట్లాడుతూ బ్యాంకింగ్, కొరియర్ సర్వీసెస్, ప్రైవేట్ హాస్పిటల్స్, ప్రైవేట్ స్కూల్స్, పోస్టల్ సర్వీసెస్ మరియు ఇతర సర్వీసులన్నీ కూడా వినియోగదారుల హక్కుల చట్టం 2019 కిందికి వస్తాయని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ గారు మరియు ఇతర ప్రముఖులు కలిసి వినియోగదారుల హక్కులను కాపాడటంకోసం అవగాహన కార్యక్రమాలకు కృషి చేస్తున్నటువంటి అడ్వకేట్ మరియు తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ అరికింబేడు మునిశేఖర్ గారిని దుశాలవాతో గౌరవించి మేమెంటో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు వివిధ రంగాల అధికారులు కూడా పాల్గొనడం జరిగింది, అదేవిధంగా ఈ కామర్స్ డిజిటల్ వర్తకం వినియోగదారుల రక్షణ అన్న అంశంపై జరిగిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు,

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం

## మానవహారముతో నిరసన తెలిపిన అంగన్వాడీలు

**పలమనేరు, మేజర్ న్యూస్:**



అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మె 11వ రోజులో భాగంగా శుక్రవారం పలమనేర్ పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద జరిగిన సమావేశానికి సీఐ టి యు అధ్యక్షులు గిరిధర్ గుప్త,ఎ ఐ టి యు సి నాయకులు మద్దెల సుబ్రహ్మణ్యం, ఐ ఎఫ్ టి యు రాధా, వెంకటప్ప, రత్న, ప్రగతిశీల మునిరత్నం. అధ్యక్షతన నిర్వహించారు. జాతీయ రహదారిపై అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ మానవహారం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు, ఐ ఎఫ్ టి యు, ఏఐటీయూసీ, సమరశీల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, శాంతి, సరస్వతి వెంకటరత్న ,భారతి మాట్లాడుతూ 11 రోజులు నుండి పస్తువులతో సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు.. ప్రస్తుతం చేస్తున్న మానవహారంతో ప్రభుత్వం మేలుకొని తమ డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీలకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు మాత్రమే అడుగుతున్నాము తప్ప గొంతెమ్మ కోరికలు కోరలేదన్నారు. నాటి నుండి నేటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిభారాలు మోపిన భరించుకొని ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేస్తున్నప్పటికీ తమ పైన కనికరం లేకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తమ న్యాయమైన డిమాండ్ల కనీస వేతనం, గ్రాట్యూటీ, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా, రిటైర్మెంట్ బెనిఫిట్ వర్కర్‌కు రెండు లక్షలు, హెల్పర్‌కు లక్ష రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు, సమరశీల, నాలుగు మండలాల యూనియన్ నాయకులు, స్థానిక భారతి అనసూయ లత ధనమ్మ సుబ్బమ్మ సరస్వతి సుజాత వెంకటరత్న శకుంతల నాగభూషణ లక్ష్మి వారు పాల్గొన్నారు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గణితం పై ఆసక్తిని పెంచుకోవాలి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**



గణితం పై విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలని వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజం మంచి ప్రావీణ్యతను సంపాదించి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అనంతరం గణిత అధ్యాపకులు పుత్తూరు మురళి రెడ్డి మాట్లాడుతూ గణితంలో గొప్ప మేధావి అయిన శ్రీనివాస రామానుజం గణితంలో మంచి పట్టును సాధించి వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలను చేసి సమాజానికి అందించిన గొప్ప మేధావి అని ఆయన కొనియాడారు. ప్రతి విద్యార్థి గణితం పై పట్టును సాధించి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులు ను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కుప్పం బాదురు వద్ద గుంతల మయమైన తిరుపతి పచ్చకాపలం ప్రధాన రహదారి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:**



తిరుపతి పచ్చికాపలం ప్రధాన రహదారి అక్కడక్కడ సుమారు నాలుగు కిలోమీటర్లు అలాగే రాయల చెరువు కట్టపై నుంచి అనుప్పులకు వెళ్లే ప్రధాన రహదారిలో అక్కడక్కడ సుమారు రెండు కిలోమీటర్లు రోడ్లు గుంతలయ్యాయి అలాగే రామచంద్రపురం మండల కేంద్రం నుంచి కమ్మపల్లి రావిలావారిపల్లి ప్రధాన రహదారిలో అక్కడక్కడ సుమారు రెండు కిలోమీటర్లు పైగా గుంతల మాయమయ్యాయి మయమైంది ఎంతో తేలికపాటి వర్షం వచ్చిన గుంతల్లో మీరు చేరి బురద కుంటలను తలపిస్తున్నాయి. వాహన చోదకులకు ఇబ్బందులు ఎదుర్కొనక తప్పట్లేదు సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దారుణం.

### శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు సంప్రోక్షణ, ప్రత్యేక పూజలు

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:**



వరదయ్యపాలెం వెంకటేశ్వరస్వామి దేవస్థానం 50శాతం, తిరుమల,తిరుపతి దేవస్థానం 50 శాతంతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర్ల స్వామి పంచంలోహ విగ్రహాలను అందజేశారు. గత రెండు సంవత్సరాల ముందు ఆలయ ధర్మకర్త వేలా సుందరం మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహాల కొఅకు వినతిని అందజేశారు. శోభకృత్ నామ సంవత్సరము,దక్షిణాయనం, హేమంత ఋతువు,శుక్ల పక్షం,మార్గశిర శుద్ధ దశమి,అశ్వనీ నక్షత్ర యుక్త,శుభలగ్నం నందు శుక్రవారం శుభ సందర్భంగా పంచలోహ ఉత్సవమూర్తులకు సంప్రోక్షణ,హెూమం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాండ్ల కిష్టయ్య భార్య వల్లెమ్మ గత సంవత్సరము ఒక లక్ష రూపాయలు విరాళము ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. విగ్రహాలు కొఅకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తితిదే కు లేఖ ఇచ్చినట్టు, అందుకు ధన్యవాదములు తెలుపుతున్నట్టు కే వెంకటయ్య(చిన్న)తెలిపారు. మంగళవాయిద్యాల నడుమ గోవిందనామం మారుమ్రోగింది. భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కర్ణాటక మద్యం

## సైకంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఊరిబిండి మునిశేఖర్

**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:**



ప్రముఖ పారిశ్రామికవేత్త సైకం జయచంద్రారెడ్డి పుట్టిన రోజులు వేడుకలు శుక్రవారం తిరుపతిలోని ఆయన స్వగృహంలో ఘనంగా జరిగాయి వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు సైకం జయచంద్రారెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకుని చిత్తూరు పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి ఊరిబిండి మునిశేఖర్ తన అనుచరులతో కలిసి సైకంకు పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలవ కప్పి గజమాల వేసి ఘనంగా సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రవి, సుధాకర్, డిల్లీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**

చౌడేపల్లి మండలం లోని శెట్టిపేట గ్రామపంచాయతీ నందు సర్పంచ్ ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో బాలింతలకు గర్భవతులకు అంగన్వాడి సెంటర్ సంపూర్ణ పోషణ కిట్లను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక అంగన్వాడి కార్యకర్త, ఆయా స్థానిక వైకాపా నాయకుడు శంకరప్ప పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ

**- క్రీడాపోటీల నిర్వహణ సిబ్బందికి శిక్షణ**

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**



మండలంలోని సచివాలయాలకు ఆడుదాం ఆంధ్ర కిట్లను ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల లోని క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్ర పోటీలను ఏర్పాటు చేశారని అన్నారు. రొంపిచెర్ల మండలం నుంచి 1824 మంది క్రీడాకారులను గుర్తించాలని అన్నారు. అయితే 8 సచివాలయాల నుండి 2724 మంది క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. అందులో 1515 మంది పురుషులు, 1209 మహిళలు వున్నారని అన్నారు. గ్రామ సచివాలయాల పరిధిలో ఆటస్థలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 26 నుండి ఆడుదాం ఆంధ్ర పోటీలకు గ్రామస్థాయిలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఎంపీడీఓ రాజేంద్ర మాట్లాడుతూ ఈ క్రీడాపోటీల నిర్వహణకు 8 మంది పీఈటీలకు, 80 మంది వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్ర, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, సింగిల్ విండో అధ్యక్షుడు దేవులపల్లి హరినాథ రెడ్డి, ఎంఈఓ ఇందిరా, సర్పంచ్‌లు నాగిరెడ్డి, అన్సర్ బాషా, వైఎస్సార్సీపీ నాయకులు కోటా వెంకటరమణ, కరీముల్లా, ఖాదర్ బాషా, సురేంద్ర నాయుడు, లక్ష్మయ్య, చిన్న నాగరాజ, సుబ్రమణ్యం, నాగయ్య, పీఈటీలు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




### ఉమెన్ చేంజ్ మేకర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న కె.ఆర్.జె దుర్గమ్మ

**కుప్పం, మేజర్‌న్యూస్:**

ఢిల్లీలో ఐకాన్ ఆఫ్ ఆసియా, 2023 ఉమెన్ లీడర్స్ ఫోరం అవార్డు కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా సామాజిక సేవా విభాగంలో యోగం సంస్థ అధినేత్రి, ఎమ్మెల్సీ కె.ఆర్.జె భరత్ సతీమణి దుర్గమ్మ ఉమెన్ చేంజ్ మేకర్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డు అందుకున్నారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో మంచి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు దుర్గమ్మ తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప దుర్గమ్మకి అభినందనలు తెలిపారు. దుర్గమ్మ అవార్డు అందుకోవడం పట్ల కుప్పం నియోజకవర్గ ప్రజలు, మహిళలు,నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

### పూరి గుడిసె దగ్ధమై దిన స్థితిలో ఉన్న కుటుంబానికి పలమనేరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**పలమనేరు, మేజర్‌న్యూస్:**



పలమనేరు రూరల్ మండలం జగమర్ల గ్రామపంచాయతీ దేవళం పేట గ్రామానికి చెందిన సిద్దయ్య భార్య యానాది సరోజమ్మ కుటుంబం 5 మంది వున్నారు. గత 20 సంవత్సరాలుగా నివాసమున్న పూరి గుడిసె 11/10/2023 నా ప్రమాదశాత్తు దగ్ధం కావడంతో వీరి కుటుంబం రోడ్డున పడింది కూటికి గడవడం కష్టంగా ఉన్న తరుణంలో గుడిసె కాలిపోవడంతో కట్టడానికి బట్ట. తినడానికి తిండి కూడా లేక దినస్థితిలో ఉన్న క్రమంలో తమకు తగిన సాయం చేయాలని పలమనేరు తాసిల్దార్ కార్యాలయం ముందు దీన స్థితిలో ఉన్న ఈ కుటుంబాన్ని గమనించిన పలమనేరు ప్రెస్ క్లబ్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు పలమనేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు టీ మునిరత్నం ఆధ్వర్యంలో వీరి కుటుంబానికి ఆసరాగా నిలిచి ఆర్థిక సాయం అందించారు వీరి జీవనాన్ని కావాల్సిన నిత్యవసర వస్తువులు కూడా తీసేస్తామని భరోసా ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి చూసిన పలువురు పలమనేరు ప్రెస్ క్లబ్ మానవత్వాన్ని కొనియాడారు ఈ కార్యక్రమానికి పలమనేరు ప్రెస్ క్లబ్ సభ్యులు అధ్యక్షుడు టి మునిరత్నం, కార్యదర్శి కంగుంది శివకుమార్, సంయుక్త కార్యదర్శి గజేంద్ర భూపతి, కంగుంది సుబ్రహ్మణ్యం, ఈసీ మెంబర్ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మామిడిలో పూత మరియు పిందె దశలో చేపట్టవలసిన సస్య రక్షణ పై శిక్షణ కార్యక్రమం

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:**



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాలెం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డ్ నందు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడిలో పూత మరియు పిందె దశలో చేపట్టవలసిన సస్య రక్షణ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు పాలేరు రామచంద్రా రెడ్డి,జిల్లా ఉద్యాన అధికారి మధు సూదన రెడ్డి డాట్ సెంటర్ చిత్తూరు శాస్త్రవేత్త రాఘవేంద్ర,ఉద్యాన అధికారి లక్ష్మీ ప్రసూన,ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో చర్చించిన అంశాలు మామిడి లో పూత కాలం మొదలవుతున్న క్రమం లో , పూత అంతా ఒకే సారి రావడానికి పొటాషియం నైట్రేట్ (13:00:45) 10 గ్రా మరియు అర్కా మాంగో స్పెషల్ 5గ్రా నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. పూ మొగ్గ దశలో ఆశించే ప్రధాన చీడ , పీడలు మరియు వాటి నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. పూ మొగ్గ దశలో మొదటి దఫా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లి మరియు మాంకోజెబ్ 2 గ్రా లీ నీటికి కలిపి పిచికారి చేయాలి. పచ్చి పూత దశలో బ్యుప్రో ఫెజిన్ 1.5 మిలీ హెక్సా కో నజోల్ 2 మిలీ అజాడిరాక్టిన్ 2 మి లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. తెల్ల పూత దశలో ఎలాంటి మందులు స్ప్రే చేయరాదు. నల్ల పూత దశలో బ్యుప్రో ఫెజిన్ మరియు అసిఫేట్ 1గ్రా లీ థయోఫీనేట్ మిథైల్ 1 గ్రా లీ నీటికి కలిపి పిచికారి చేయాలి. కాయలు వృద్ధి చెందే దశలో నిమ్మ కాయ సైజ్ ఉన్నపుడు కాయలకు కవర్లు కట్టడం వలన నాణ్యమైన కాయలు పొంది మంచి ధర పొందే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతు భరోసా కేంద్రాల సిబ్బంది మరియు మండల రైతులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఎంజిఎం స్కూల్‌లో ఘనంగా గణిత దినోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**



గణిత దినోత్సవం పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలవేసి స్మరించుకున్న ఎంజీఎం స్కూల్ విద్యార్థులు, ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ అపర మేధావి అయినటువంటి గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ మన దేశంలో పుట్టడం ఎంతో గర్వించదగ్గ విషయమని అని ఈయనని మాథ్స్ జీనియస్ అని కూడా పిలుస్తారు అని మానవాలి మనుగడలో గణితం ఎంతో ప్రాముఖ్యము అని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం స్కూల్ విద్యార్థులు మాథ్స్ నీ ప్లేడ్జ్ రూపంలో కన్వర్ట్ చేసి ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమం ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మాయర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం స్కూల్ హెడ్మాస్టర్ ముని రత్నం నాయుడు, విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కుప్పం నారాయణ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం**

**కుప్పం, మేజర్‌న్యూస్:**

కుప్పం పట్టణం, పై బాటలో ఉన్న నారాయణ పాటశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా నారాయణ పాఠశాల డి.జి.యం కొండలరావు , ఏ.జీ.యం అవధానం ఫణికుమార్, ఆర్ఐ ప్రసాద్, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ.జీ.యం ఫణి కుమార్ విచ్చేసి జాతీయ గణిత దినోత్సవం గురించి ప్రసంగిస్తూ...బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ.నరేష్, అకడమిక్ డీన్ ప్రదీప్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణుడు, గుణ సుందరి, కార్తీక మరియు ఉపాధ్యాయలు, విద్యార్దిని, విద్యార్దులు పాల్గోన్నారు.

శ్రీ వారికి పట్టు వస్త్రాల సమర్పణ..

**శ్రీవారి పాదాల మండపం లో వైభవంగా జరిగిన అభిషేకం..**

**వైకుంఠ ద్వారం ఏర్పాటు..**



**అలిపిరి, మేజర్‌న్యూస్:**

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శుక్రవారం అలిపిరిలోని శ్రీవారి పాదాల మండపంలో స్వామివారికి శ్రీవారి భక్తుడు టీవీ మనోహర్ పట్టు వస్త్రాలు సమర్పించారు.గత 24 సంవత్సరాలుగా స్థానిక సరోజినీ దేవి రోడ్డు కు చెందిన శ్రీవారి భక్తుడు టీవీ మనోహర్ కుటుంబ సభ్యులు వైకుంఠ ఏకాదశి కి వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో భాగంగా అలిపిరిలోశ్రీవారికి శ్రీవారి పాదాలకు శుక్రవారం తిరుమల శ్రీవారి ఆలయ తరహాలోనే విశేష అభిషేకం జరిగింది.అర్చక స్వాములు శ్రీనివాస మూర్తి సుదర్శనాచార్యులు ఉదయాతూర్పం భోగ శ్రీనివాసమూర్తిని తిరుప్పావై తో మొలోకొల్పారు.తదనంతరం శ్రీవారికి శ్రీవారి పాదాలకు బోగ శ్రీనివాస మూర్తి కి పాలు పెరుగు పన్నీరు పంచామృతం చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం నిర్వహించారు.తదనంతరం నూతన వస్త్రాలను అలంకరించారు. అదేవిధంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి , శ్రీ గోదాదేవి అమ్మవారికి, శ్రీ పెరియాల్వార్, శ్రీఆంజనేయ స్వామి వారికి పట్టు, వస్త్రాలను టీవీ మనోహర్ దంపతులు సమర్పించారు. ఈ వస్త్రాలను స్థానిక ఆలయాల డిప్యూటీ ఈ ఓ వీ ఆర్ శాంత, ఏ ఈ ఓ ముని కృష్ణా రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వి శ్రీనివాస రావు,షరాబు పి దేవయ్య తదితరులు అందుకొన్నారు. శ్రీవారి పాదాల మండపం లో గత 24 ఏళ్లుగా వైకుంఠ ద్వారం ఏర్పాటు చేస్తున్నారు.

# ప్రజా ప్రతినిధుల సమన్వయంతో మండల అభివృద్ధికి సహకరించండి

**- మండల ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:**



మండలంలో ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అధికారులు మండల అభివృద్ధికి సహకరించాలని మండల ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెనుమూరు మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరచాలని ప్రభుత్వ ముఖ్య లక్షణం అని ఆమె అన్నారు. మండల అభివృద్ధికి మండల శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి బాటపరచాలని ఆమె కోరారు. అనంతరం సర్వసభ్య సమావేశంలో శాఖల వారీగా అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగింది. అదేవిధంగా ఈవో పిఓపిఆర్డి మహేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు స్థానిక సర్పంచుల సహకారం లేకుండా వారితో సమన్వయం కాకుండా అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం వయసున్నారని సమావేశ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ప్రతి పంచాయతీలో ఏ స్థాయిలో అభివృద్ధి జరుగుతున్నది ఏ అభివృద్ధి పనులు ముందు ప్రణాళిక చేపట్టాలన్న విషయాలపై పంచాయతీ కార్యదర్శులు సమన్వయం లేదంటూ ఆయన మండిపడ్డారు. అనంతరం సాతంభాకం ఎంపిటిసి యశోద రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎస్సీ ఎస్టీ గ్రామాలలో రహదారులు అధ్వానంగా ఉన్నాయని గతంలో ఎస్సీ ఎస్టీ గ్రామాలను పర్యటించిన జడ్పీ సీఈఓ ను నిలదీసిన గ్రామస్తుల సమస్యలను కూడా మండల అభివృద్ధి అధికారి దృష్టికి రావడం కూడా జరిగిందన్నారు. అయితే ఇంతవరకు కూడా ఆ గ్రామాలలో ఎందుకు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదంటూ ప్రశ్నించారు. స్థానిక ఎంపీపీ అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వడం లేదంటూ ఆమెను నిలదీశారు. దీనికి స్పందించిన ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ గ్రామాల అభివృద్ధి పనులు ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరు అవుతాయని ఈ అభివృద్ధి పథకాలకు ఎంపీపీ ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. దీంతో మండల ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధికి తాను అడ్డుగా లేమని అభివృద్ధికి తాను ఎల్లవేళలా సహకార అందిస్తామని ఆమె తెలిపారు. అనంతరం ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 26వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఆంధ్ర ఆడదాం కార్యక్రమాన్ని ప్రతినిధులు అధికారుల సహకారంతో విజయవంతంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకురావాలని ఆయన అన్నారు. సచివాలయ పరిధిలో నిర్వహించిన ఈ క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానం కూడా చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొరస్వామి యాదవ్, ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు గోవిందరెడ్డి, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్, శిక్షణ డిఎస్పి పవన్ కుమార్, మండల శాఖ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్రంతో విద్యార్థులు అద్భుతాలు సాధించవచ్చు

**- విద్యాసంస్థల అధినేత డా. తేజోమూర్తి**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**

గణిత శాస్త్రంతో విద్యార్థులు అద్భుతాలు సాధించవచ్చునని విజయం విద్యాసంస్థల అధినేత డా, తేజోమూర్తి తెలిపారు. నగరం లోని స్థానిక సుందరరాజపురం నందు గల విజయం పాఠశాలల్లో భారత ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశ్నల వినోదం (క్విక్), గణిత అష్టావధానం మొదలగు పోటీలను నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల గణితశాస్త్ర పరమైన నమూనాలను తయారు చేసి పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో ఉత్సాహంగా ప్రదర్శించారు. వీటిలో పైథాగరస్ సిద్ధాంత నిరూపణ, త్రిభుజాల లక్షణాలు, క్యూబ్ న్యూబ్ రూట్ విలువలు, స్థాన విలువ-ముఖ విలువల నమూనా, త్రికోణమితి నిష్పత్తుల పని నమూనా, అంకెలతో ఆటలు, అనుబంధ పరిపూరక కోణాల నమూన మొదలగు నమూనాలతో పాటు, క్విజ్, అష్టావధానం చూపరులను అధికంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డా, తేజోమూర్తి ప్రసంగిస్తూ విద్యార్థులకు గణితం ఎంత అవసరమో వారి జీవితం ఉన్నతంగా కోనసాగుటకు గణిత ప్రాముఖ్యత అంతే అవసరమని అన్నారు. డైరక్టర్ డా. శైలజామూర్తి అష్టావధానం చేసిన తను విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయినులు, ఉపాధ్యాయులు పిల్లలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.

## ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి చేతులమీదుగా ట్రోఫీ ప్రదానం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:**



రేణిగుంట విమానాశ్రయ సమీపంలో ఉన్న ట్రైబుల్ రెసిడెన్షియల్ నేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆఫ్ సొసైటీ గురుకులం పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ కనబరిచి గెలుపొందిన క్రీడాకారులకు శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి చేతుల మీదుగా ట్రాఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పంచాయతి వార్డు మెంబర్, ఎంజి రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులు విద్య వైజ్ఞానిక పరిజ్ఞానంలో ముందుండాలి

**- శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి ఆర్పిబిఎస్ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారు వారు తయారుచేసిన విద్యావైజ్ఞానిక ప్రాజెక్టులను సందర్శనార్థం ఉంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి. శేఖర్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులు చేసినటువంటి విద్యావైజ్ఞానిక ప్రాజెక్టులను వీక్షించారు, ఆయా ప్రాజెక్ట వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.పిల్లల్లో మేథో సంపత్తిని గుర్తించి ప్రోత్సహించేందుకు సైన్స్‌ఫేర్ ఓ మంచి వేదికన్నారు. సృజనను వెలికి తీసేలా విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను అభినందించారు,విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని దాని సాధనకు కృషి చేయాలని, విద్యార్థుల ఆసక్తిని గమనించి ఉపాధ్యాయులు వారిని ఆదిశగా ప్రోత్సహించాలని వారు విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులను కోరారు. తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి. శేఖర్ మాట్లాడుతూ.. సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో మార్పులు వస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకొని రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశలోనే మెదడుకు పదును పెడితే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. ఈ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులని తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, తొట్టంబేడు మండల ఇంచార్జ్ ఉన్నం వాసు నాయుడు, ముత్యాల పార్థసారథి,శంకర్, మధవయ్య, మధు రెడ్డి, కొల్లూరు హరి నాయుడు, పసల సుమతి తదితరులు పాల్గొన్నారు.

**వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం**

**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం దేవాలయం శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా పనులను దేవస్థానం అధికారులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించినారు, ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా క్యూలైన్లను మరియు భక్తులకు వైకుంఠం ద్వారా భక్తులకు దర్శనం కోసం ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్ పరిశీలించి అధికారులకు సూచనలను తెలియజేశారు.